# కరీంనగర్ వార్త

శుక్రవారం 9, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు






## హిందువుల పండుగలకు ఆంక్షల పేరుతో

# సీఎం కుట్ర

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** హిందువులు జరుపుకునే పండుగలకు ప్రాధాన్యత లేకుండా ఆంక్షల పేరుతో సీఎం కెసిఆర్ అనేక కుట్రలు చేస్తున్నారంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులంతా సంఘటితమైతే కెసిఆర్ ఆటలు చెల్లవనే భయం పట్టుకుందని అన్నారు. టిఆర్ఎస్ పాలనలో హిందువులు బిక్షమెత్తుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. కరీంనగర్‌లో గురువారం టవర్‌సర్కిల్ వద్ద వినాయక మండపాలను సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. కరీంనగర్‌లోని ప్రతి ఒక్కరూ నిమజ్జనం సంధర్బంగా టవర్‌సర్కిల్ వద్దకు వచ్చి ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలన్నారు. గతేడాది పాదయాత్ర సంధర్బంగా నిమజ్జన కార్యక్రమానికి హాజరుకాలేకపోయానని, శుక్రవారం నిమజ్జనంలో పాల్గొంటానని తెలిపారు. 2వపేజీలో...

- సంఘటితమైతే కెసిఆర్ ఆటలు చెల్లవు
- కెసిఆర్ పాలనలో హిందువులు బిక్షమెత్తుకునే దుస్థితి
- కరీంనగర్‌లో ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

## నీట్ - 2022 ఫలితాల్లో ఆల్ఫోర్స్ ప్రభంజనం




8వ పేజీలో...

## ఆలయాల అభివృద్ధికి భక్తులు సహకారం అందించాలి

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల



2వపేజీలో...

**ధర్మపురి, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఎవరూ చేయలేని విధంగా దేవాలయాలను అభివృద్ధి చేస్తుందని, అయినప్పటికీ భక్తులు తమవంతు సహకారం అందిస్తేనే ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

## మంత్రిగా మూడేళ్లు పూర్తి చేసుకున్న గంగుల

### స్వయం కృషితో కౌన్సిలర్ నుంచి మంత్రిగా..
### నిత్యం ప్రజలతో మమేకమవుతున్న గంగుల

### సీఎం కేసీఆర్ వద్ద ఆశీర్వాదం తీసుకున్న కమలాకర్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి గురువారానికి 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి సీఎం ఆశీర్వాదం తీసుకున్నారు.



2వపేజీలో...


ALPHORES NEET ACADEMY

GETS THE BEST LEAD WITH MARKS IN NEET -2022

The Finest Academy of Highest Result with the Limited Strength

ALL INDIA RANK 343 PWD E. SANKEERTHANA
650 D. ANUSHKA
614 M. RUSHEEDHAR

571 MD.HAMZA ASAD | 563 GANDRA AKSHARA | 552 ROLLA NIKHILA | 548 THOGATI SRIAKSHITHA | 545 TUMMALA SRIVANI
541 DILSHAD MEHAJABEEN | 537 NERVATLA MERLIN JYOTHI | 536 KODITYALA VARSHA | 532 MARAMRAJU GNANADA | 529 SAMALA SHIVATHMIKA
523 SYED ALI YAMEEN | 523 VALUSA RASHWITHA | 520 CHAKINAM SATHVIKA | 515 MADEEHA WASI | 508 YUSRA FATHIMA
503 GUGLAVATH SATHWIKA | 499 HARI APOORVA | 499 BANDARI SAHASRA | 496 BANDI VYSHNAVI | 489 MEESALA DEEKSHITHA PRIYA
483 RANGU SRAVANTHI | 475 PANDAPALLI ISHRUTHA KREETHI | 472 ARSAM SREEJA | 471 BOMMANA THRISHA RAO | 468 CHILIVERI MANEESHA
468 BILLA SRIJA | 465 V.L.P. V. LATHA | 458 VELPUKONDA SANJEEVANI | 455 MERUGU SAI PRANAY | 444 GOVINDULA SANTHOSHINI
438 KUNTA PRANEETHA REDDY | 435 JILAKARA SAHASRA MOHAN | 435 AFIFA AHMED | 434 KOLA HARIKA | 431 VADLURI TEJASWINI

Enhanced Glory... 500+ MARKS : 18 || 400+ MARKS : 52 Greetings ! 2 ALL

LONG TERM DAY & RESIDENTIAL | IIT & NEET ADMISSIONS OPEN

EXTENDS THE PREMIER SCHOLARSHIPS to STUDENTS who secured 400+ MARKS in NEET-2022.

ALPHORES IIT & NEET ACADEMY

HYDERABAD : SUCHITHRA ALWAL (Boys & Girls - Day) 91608 61444 | GHATKESAR (Boys - Residential) 91601 28444 | KARMANGHAT (Girls - Residential) 92468 34441 | NEW NALLAKUNTA (Boys & Girls - Day) 91608 67444

KARIMNAGAR 91335 88857 | HANAMKONDA 91333 12830 | JAGTIAL 92470 66444 | MANCHERIAL 62813 79132 | NIRMAL 91602 94446

# హిందువుల పండుగలకు ఆంక్షల పేరుతో సీఎం కుట్ర

మొదటి పేజీ తరువాయి

వినాయకసాగర్ (ట్యాంక్ బండ్) వద్ద గణేష్ నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేయకుండా హిందూ పండుగలకు ప్రాధాన్యత లేకుండా చేసే కుట్రకు తెరదీసారన్నారు. రకరకాల ఆంక్షలు పెట్టడం సిగ్గుచేటన్నారు. హైదరాబాద్‌లో కొంత మంది మంత్రుల అబద్దాలకు అంతు లేకుండా పోయిందన్నారు. . సినిమా నటులను మించిపోతున్నారని ఎద్దేవా చేశారు. వినాయక్ సాగర్ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాటు చేకపోవడంతో విహెచ్‌పి నేతలు దీక్షలు చేయడంతో పాటు బిజెపి పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేశామన్నారు. వినాయక్ సాగర్ పర్యటనకు బయలుదేరుతున్నాని ప్రకటించిన తర్వాతే ప్రభుత్వం దిగొచ్చి ఆదరాబాదరగా వినాయక సాగర్ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేశారని అన్నారు. అవి కూడా తూతూ మంత్రంగా కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. టిఆర్ఎస్ డ్రామాలకు అంతులేకుండా పోయిందని, నిన్నటి డ్రామాను చూసి జనం నవ్వుకుంటున్నారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం వరకు ఒక్క క్రేన్, జేసీబీ కూడా పెట్టలేదన్నారు. అది కూడా మట్టి వినాయకులు మాత్రమే ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జనం చేస్తామని చెబుతున్నారని, ఇప్పుడేమో అన్నీ చేయొచ్చంటున్నారని పేర్కొన్నారు. అన్ని పండుగలకు సమీక్షించే సీఎం కెసిఆర్ గణేష్ నిమజ్జనంపై ఎందుకు సమీక్షించలేదని ప్రశ్నించారు.



హిందువుల పండుగలకు ప్రాధాన్యతను తగ్గించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. హిందువుల పండుగలకు ప్రాధాన్యతను తగ్గించాలని , తద్వారా హిందువులు సంఘటితం కాకుండా చీల్చాలని కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. హిందువులందరూ వినాయక సాగర్ (ట్యాంక్‌బండ్) వద్దకు సద్ది కట్టుకుని తరలిరావాలని కోరారు. సీఎం ఎన్ని కుట్రలు చేసినా ట్యాంకు బండ్ వద్దే నిమజ్జనం చేస్తామన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, లోకేష్ తదితరులున్నారు.

# ఆలయాల అభివృద్ధికి భక్తులు సహకారం అందించాలి

మొదటి పేజీ తరువాయి

ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఇటీవల భక్తుల సహకారంతో సుమారు 50 లక్షల విలువ చేసే పలు అభివృద్ధి పనులను పూర్తిచేశారు. పూర్తయిన అభివృద్ధి పనులను జడ్పీ చైర్మన్ దావ వసంతతో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం ప్రారంభించారు. దేవాలయంలోని గర్భాలయంలో వెండి రుద్రాక్ష మండపాన్ని సుమారు 30 లక్షల వ్యయంతో పూర్తిచేయగా, ఆలయంలో గ్రానైట్ ఫ్లోరింగ్, శారదామాత ఆలయం అభివృద్ధి చేశారు. అలాగే గణపతి ఆలయంలో స్వామివారికి ఇత్తడి తొడుగు చేయించారు. మరియు ఇతర పనులను పూర్తిచేయగా మంత్రి కొప్పుల ఈశ్వర్ వాటిని ప్రారంభించిన అనంతరం దేవాలయం ఆవరణలో నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయం అభివృద్ధి కోసం సహకరించిన దాతలను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ శివాలయం ఎప్పుడూ లేని విధంగా చాలా అభివృద్ధి





చెందిందని, ఇందుకు దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న ప్రత్యేక చొరవ తీసుకున్నారని, రామన్నతో పాటు అభివృద్ధికోసం సహకరించిన దాతలను అభినందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఎవరూ చేయని విధంగా యాదాద్రి దేవాలయాన్ని ఎంతో సుందరీకరణంగా తీర్చిదిద్దారని, ధర్మపురి క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. ధర్మపురి క్షేత్రం టెంపుల్ సిటి అని, భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, ధర్మపురి, బుగ్గారం జడ్పీటీసీ సభ్యులు బత్తిని అరుణ, బాదినేని రాజేందర్, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా మూడేళ్లు పూర్తి చేసుకున్న గంగుల

మొదటి పేజీ తరువాయి

ఈ సంధర్బంగా సీఎం కెసిఆర్ గంగుల కమలాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. 20 ఏళ్లుగా తన రాజకీయ జీవితంలో అనేక శిఖరాలను అధిరోహించి కౌన్సిలర్ స్థాయి నుంచి మంత్రి స్థాయి వరకు అనేక పదవులను చేపట్టారు. నిత్యం ప్రజలతో



మమేకమవుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ నిరంతరం ప్రజాసేవలందిస్తున్నారు. కరీంనగర్‌లో 2000 సంవత్సరంలో కౌన్సిలర్‌గా గెలుపొంది గంగుల కమలాకర్ రాజకీయ జీవితం ప్రారంభించారు. ఆ తర్వాత వెనుకడుగు లేకుండా 2005లో కార్పోరేటర్‌గా , 2009 వ సంవత్సరంలో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014 రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి కరీంనగర్ చరిత్రలో రికార్డును గంగుల కమలాకర్ బ్రేక్ చేశారు. ఇక 2019 సంవత్సరంలో మూడోసారి గెలుపొంది తన రికార్డు తానే బద్దలు కొడుతూ.. అత్యధిక మెజారిటీతో గెలుపొంది హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలిచారు. 2019 సెప్టెంబర్ 8వ తేదీన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా 35 కోట్ల వ్యయంతో ఐటి టవర్ నిర్మాణం చేపట్టి సుమారు 3 వేల మందికి ఉపాధి కల్పించారు. దేశంలోనే రెండవ అతిపెద్ద కేబుల్ సస్పెన్షన్ బ్రిడ్జి 183 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం ద్వారా కరీంనగర్‌ను పర్యాటక ప్రాంతంగా ప్రాధాన్యం కల్పించనున్నారు. నగరంలో ప్రతిరోజు మంచినీటి సరఫరాను అమల్లోకి తీసుకువచ్చారు. ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లో అధునాతన పరిజ్ఞానంతో సుందరమైన రోడ్లను నిర్మిస్తున్నారు. ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో ఆకర్షణీయమైన ఫౌంటేన్, లైటింగ్‌లతో సుందరంగా తీర్చిదిద్దారు. కోవిడ్, లాక్‌డౌన్ సమయంలో విశిష్ట సేవలందించారు. సీఎం కెసిఆర్ ఆదేశాలతో ఒక్కో కుల సంఘానికి ఐదెకరాలతో పాటు భవన నిర్మాణ ఖర్చులను అందిస్తున్నారు. నియోజకవర్గంలో వివిధ వ్యాధులతో చికిత్స పొందిన ప్రతి పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నారు.

## గణనాథులను దర్శించుకున్న మంత్రి కొప్పుల ఈశ్వర్



**వెల్గటూర్,ప్రభాతవార్త :** వెల్గటూర్ పట్టణంలో పలు విధుల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టాపన చేసిన గణనాథులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం దర్శించుకొని, అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్బంగా పలువురు యూత్ సభ్యులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సన్మానించారు. ఆయన వెంట ఎంపిపి కునమల్ల లక్ష్మి, జడ్పిటిసి బి. సుధారాణి, ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్, సింహాచలం జగన్ తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థులకు కొప్పుల చారిటేబుల్ ట్రస్ట్ అండ

### - ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఎల్ఎం. కొప్పుల చారిటేబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని ట్రస్ట్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత అభయమిచ్చారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా స్నేహలత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద మధ్య తరగతి విద్యార్థులు ఆర్థిక భారం వల్ల విద్యకు దూరం అవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి వారికి అండగా నిలుస్తామని అన్నారు. నిరుపేదలకు, అనాథలకు ఈ ట్రస్ట్ ఆపన్న హస్తాన్ని అందించిందని రాబోయో కాలంలో కూడా ట్రస్ట్ సేవలు మరింత అందిస్తామని అన్నారు. సమాజంలో ఉన్నతంగా ఎదగాలంటే విద్యతో మాత్రమే అది సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య, జెడ్పిటిసి గోస్కుల జలేంధర్, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు ఆవుల సత్యం, స్థానిక మండల ప్రజాప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**గొల్లపలి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల రాఘవపట్నం గ్రామంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్బంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో 8వ రోజు గురువారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం ని ర్వ హి ం చా ర ు . ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు. గణేష్ భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇండ్ల లచ్చయ్య తెలిపారు. లచ్చయ్య మాట్లాడుతూ గణపతి దేవుని ఆశీస్సులు మనందరిపై ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నానని, ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో గణనాథున్ని శోభాయాత్ర చేయాలని అన్నారు.

## డెంగ్యూ జ్వరంతో చిన్నారి మృతి



**వెల్గటూర్,ప్రభాతవార్త :** ఓ చిన్నారిని డెంగ్యూ జ్వరం కబళించిన సంఘటన వెల్గటూర్ మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన కొప్పుల జ్ఞానస్వి(4) గత కొన్ని రోజులుగా జ్వరం రావడంతో తండ్రి కొప్పుల రాజు చికిత్స కోసం ధర్మారంలో ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందించారు. కూతురు ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. చిన్నారి జ్ఞానస్వి అకాల మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడు

**- ఎత్తిపోతల పథకానికి 150 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేసిన టిఆర్ఎస్ నేతలు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామ మిడ్ మానేరు రెండవ గేట్ల వద్ద చీర్లవంచ, ఒగులాపూర్, వల్లంపట్ల, ముస్కుపల్లె, వెలిజిపూర్ గ్రామాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ 150 కోట్లు కేటాయించడాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్రపటాలకు టిఆర్ఎస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఎండాకాలంలో బోరులు, బావులు ఎండిపోయి యాసంగి పంటకు నీళ్ల ఇబ్బందులు ఉండి రైతులకు నష్టం జరుగుతుందని మంత్రి కేటిఆర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ల దృష్టికి తీసుకెళ్లడంతో వారు నాలుగు నెలల క్రితం ఈ ఐదు గ్రామాలను సందర్శించి ఇక్కడ ఎత్తిపోతలు అవసరమని డిపిఆర్ తయారు చేసి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో రైతుబాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ 156 కోట్లు కేటాయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, సర్పంచ్‌లు జక్కుల రవీందర్, మల్లవ్వ, మల్లయ్య, ఉడుతల వెంకన్న, అనసూర్య, వెంకట్ నర్సింహారెడ్డి, సర్పంచ్ మల్లయ్య, ఉపసర్పంచ్ కోగలంచ బ్రహ్మం, మల్లన్న, రాజిరెడ్డి, అనంతరెడ్డి, కొమురయ్య, రమేష్, స్వామి, దేవయ్య, కమలాకర్‌రావు, ప్రభాకర్‌రావు, సంతోష్, ఎంపిటిసి రమేష్, నెల్లుట్ల మహేష్, లోకేష్ రాజు, కనకయ్య, తిరుపతి, రాజయ్య, ప్రశాంత్, విష్ణు, అంజి, ఎల్లయ్య, తిరుపతి, మల్లేశం, రంగయ్య, 200 మంది రైతులు పాల్గొన్నారు.

## పనిచేయని హ్యాండ్ బోరు

**పట్టించుకోని సింగరేణి అధికారులు**

*రామగిరి-ప్రభాతవార్త*



రామగిరి మండలం సెంటీనరీ కాలనీలోని సింగరేణి కార్మికులు నివసించే శ్రీలంక క్వాటర్స్‌లోని ఓ లైన్‌లో గత కొద్ది రోజులుగా హ్యాండ్ బోరుపని చేయ్యడం లేదు. దీంతో కార్మికులు వారి కుటుంబాల సభ్యులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని వివిధ గనుల్లో పని చేసే కార్మికులు సింగరేణి సంస్థ వారికి కేటాయించిన క్వాటర్లో నివసిస్తున్నారు. అయ్యితే సెంటీనరీ కాలనీలోని శ్రీలంకలోని సంస్థ క్వాటర్లలోని ఓ లైన్‌లో గత కొద్ది రోజులుగా హ్యాండ్ బోరు పని చేయక నిత్యం ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు సందర్భాల్లో కార్మిక సంఘాల నాయకులు, కాలనీ రెసిడెన్షియల్ కమీటి సభ్యులు, సింగరేణి అధికారులు పర్యటించిన సమయంలో చెప్పిన కానీ ఇప్పటి వరకు సమస్యను పరిష్కరిచలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరీ ఇప్పటికైనా సింగరేణి అధికారులు, గుర్తింపు సంఘం, వివిధ కార్మిక సంఘాల నాయకులు, రెసిడెన్షియల్ కమీటి సభ్యులు, ఏం చేస్తారో చూడాలి.

## నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- అన్నదానం చేయడంలో ఆత్మ తృప్తి ఉంటుంది**

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

*చొప్పదండి ప్రబాతవార్త:*



హిందు బందువులు ఘనంగా నిర్వహించుకునే గణేష్ నిమజ్జనాన్ని భక్తులు ప్రశాంతంగా అత్యంత భక్తి శ్రద్దల మద్య నిర్వహించుకోవాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ నియోజక వర్గంలోని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని పాత వెదురుగట్ట రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పూజాది కార్యక్రమాలు నిర్వహించిమాట్లాడారు. అన్నదానం చేయడంలో ఎంతో ఆత్మతృప్తి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా అన్నదాత కట్ల రాజేశ్వరి మల్లేశం దంపతులను వారి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించి ప్రశాంసించారు. ఇదిలా ఉండగా పట్టణంలోని తొగరుమామిడికుంటలో 1వ వార్డు కౌన్సిలర్ కొట్టె సునిత అశోక్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పోస్టాఫీస్ వద్దగల ఆంజనేయస్వామి ఆలయంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద తాటిపెల్లి మహలక్ష్మి సందీప్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అడుగడుగన నెలకొల్పిన మండపాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతల్ని పలువురు అభినందించారు.

## వార్త ఎఫెక్ట్

**వార్త ప్రచురించిన కథనంకు స్పందన**

**ప్రమాదకరంగా ఉన్న సజ్జ (స్లాబ్)ను తొలగింపు**

*రామగిరి-ప్రభాతవార్త*




సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ కార్యల యంలోని వెళ్ళే పర్సనల్ డిపార్ట్‌మెంట్ డ్రిల్ దారి వద్ద ఉన్న సజ్జ (స్లాబ్) గతంలోనే నెర్ర ఏర్పడింది. దీంతో ప్రమాదం పొంచి ఉన్న ప్పటికీ సంబంధిత అధికారుల ఆలసత్వం వహిస్తున్నారని, దీంతో పూర్తి స్థాయి నిర్మాణం ఎప్పుడో అనిమొన్నటి మంగళవారం "పొంచి ఉన్న ప్రమాదం, పూర్తి స్థాయిలో నిర్మాణం ఎప్పుడో.?" అనే శీర్షికను "వార్త దిన పత్రిక"లో ప్రచురించిన కథనంకు అధికారులు స్పందించారు. గురువారం ప్రమాదకరంగా నెర్రవారిన ఉన్న సజ్జ (స్లాబ్)ను సుమారుగా 5 మీటర్ల పొడవును తొలగించి ఏలాంటి ప్రమాదం జరుగకుండా చర్యలు తీసుకున్నారు.

## ప్రతి అర్హుడికి ఆసరా ఫించన్: పూదరి సత్యం

*రామగిరి-ప్రభాతవార్త*



ప్రతి అర్హుడికి ఫించన్ ఇవ్వడమే తెలంగాణ సీఎం కేసీఆర్ మొదటి లక్ష్యమని అందుకు విడతల వారిగా అర్హులైనా పేదవారిని గుర్తించి నూతనంగా అర్హత సాధించిన వారికి ఫించన్ అర్హత కార్డుల పంపిణి అని గురువారం మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ కొండవేన ఓదేలు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండంలోని నాగేపల్లి గ్రామంలోని నూతనంగా అర్హత సాధించిన లబ్దిదారులకు ఫించన్ కార్డులను మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ కొండవేన ఓదేలు అందించారు. అదే విధంగా మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని పలువురు నూతనంగా ఆసరా ఫించన్‌కు అర్హత సాధించగా వారికి సర్పంచ్ పల్లె ప్రతిమ లబ్దిదారులకు ఫించన్ కార్డులను పంపిణీ చేశారు.

## యూత్ క్లబ్ ఆద్వర్యంలో అన్నదానం

*చొప్పదండి ప్రభాతవార్త:*

వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా చొప్పదండి పట్టణంలోని ఆరవ వార్డు శాంతినగర్ యూత్ క్లబ్ ఆద్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆరవ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డు శాంతినగర్ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పౌష్టికాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సీడీపీఓ తిరుమల దేవి అన్నారు. పోషక మాస, పోషక అభియన్‌పై అంగన్‌వాడీల ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ తిరుమల దేవి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో అనేక రకాల రసాయనాలతో పిచికారి చేసిన కూరగాయాలను, ఆహార ధాన్యాలను స్వీకరించడంతో పలు రకాల అనారోగ్య సమస్యలు తలెత్తున్నాయని తెలిపారు. పోషక మాసంలో భాగంగా ఆహార అలవాట్ల గూర్చి ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని వెల్లడించారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలకు పోషక ఆహారం తయారు చేసి కేంద్రాలలో తినేలా చూస్తానన్నారు. పోషక ఆహారంలో అధిక శాతం మాంసకృత్తులు, ఐరన్‌లను ఇవ్వాలనేది ఐసీడీఎస్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిస్ సూపర్ వైజర్స్ కాసుల హేమలత, ప్రేమలత, శైనీ, అంగన్ వాడి టీచర్స్ చింత అరుణ, ప్రేమలత, పుష్పలత, రమాదేవి, శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, రెంజర్ల రాజమణి, ప్రసన్నలక్ష్మి, చింత మాధవి, పాల్గొన్నారు.

## నూతన పెన్షన్‌ల ప్రొసిడింగ్‌లు అందజేత

*రాయికల్, ప్రభాతవార్త*



మండలంలో 10గ్రామాల్లో మంజూరైన 413పెన్షన్‌ల ప్రొసిడింగ్స్‌లను లబ్ధిదారులకు ఎమె మ్మెల్యే సంజయ్‌కుమార్ గురువారం అందజేశారు. కాగా ఎమె మ్మెల్యే ఆయా గ్రామాలకు రాగా డప్పు చప్పుల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమె మ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమానికి అత్యధిక నిధులు వెచ్చిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కొనియాడారు. గతంలో కొద్ది మందికి కొంత పెన్షన్ వస్తే నేడు 90శాతం మందికి రూ. 2016పెన్షన్‌లు అందజేస్తున్నామన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన 30మంది లబ్ధిదారులకు సీయం సహాయ నిధి ద్వారా మంజూరైన 7లక్షల 50వేల విలువగల చెక్కులను, 13మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన 13లక్షల విలువ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యసంధ్యారాణిసురేందర్, జడ్పీటీసీ అశ్వినిజాదవ్, మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, యూత్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

*కోరుట్ల, ప్రభాతవార్త*



గత 9రోజుల పాటూ పట్టణంలోని వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా ఎమె మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమె మ్మెల్యే సతీమణి సరోజన, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, ప్రకాశంరోడ్‌లోని వినాయకుని వద్ద ఎమె మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, పలు వినాయక మండపాల వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కాగా పలు వినాయక మండపాల వద్ద అన్నదానం కార్యక్రమాలు, 108బోగాలుతో పాటూ కుంకుమపూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా వినాయక మండపాల నిర్వాహకులు, ఆయా పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# సామూహిక నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**- హిందూ ఉత్సవ సమితి**

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రతి సంవత్సరం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించే సామూహిక నిమజ్జ నోత్సవాన్ని చొప్పదండి పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పడకంటి క్రిష్ణ అన్నారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణం లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాత రోజునే శుక్రవారం గణేష్ నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి నిర్ణయించిందని, ఈ మేరకు



హిందూ సమైఖ్యతను చాటి చెప్పేందుకు ఏర్పాటు చేయబడ్డ వినాయక నిమజ్జనోత్సవాల్లో బాగంగా ఈ నెల 9న శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుండి స్థానిక తెలంగాణ చౌరాస్తా వద్ద వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈ ఉత్సవంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిదులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మల్లారపు రాములు, కన్వీనర్ ఎన్నం మునిందర్, నాయకులు కటుకం మల్లికార్జున్, దండె లింగన్న, నలు మాచు రామకృష్ణ, పొన్నాల తిరుపతి, దండె మహేష్, చిలుకునూరి లక్ష్మిరాజం, మంచికట్ల మల్లేష్, కొత్తపల్లిశ్రీనివాస్, బత్తిని ప్రశాంత్, గుండేటి వెంకటరమణ, మేడి శ్రీనివాస్, గౌడ లక్ష్మయ్య, బొద్దుల కోటేశ్వర్, స్వర్గం మహేష్, తడిగొప్పుల రాజు, ఎముండ్ల రాజు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు రాంరెడ్డికి అభినందనల వెల్లువ

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా రాంరెడ్డి ఎన్నికైన నేప థ్యంలో గోపాల్‌రావుపల్లి గ్రామ స్టార్ యూత్ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్టార్ యూత్ కమిటీ సభ్యులకు రాంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో జనగం దేవరాజ్, చిట్యాల కమలాకర్, చిట్యాల రమేష్, మహేష్, నాగరాజు, ఎల్లయ్య, రామచంద్రం, రాజకుమార్, కొండయ్య, శేఖర్, ఆంజనేయులు, పర్శరాములు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ

**- ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గురువారం ఉదయం రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఉడుతల కనకయ్య అనే వ్యక్తి రెండు కాళ్ళ విరిగి, తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఓ యువకుడు మద్యం మత్తులో ఉండి బైక్‌ను ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మలాదేవి**

చందుర్తి, ప్రభాతవార్త :



అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మలాదేవి అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమంలో భాగంగా గురువారం చిన్నారుల ఎత్తులు బరవులు తీశారు. అలాగే చిన్నారుల జన్మదిన కార్యక్రమాలు, అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ పోషణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఎత్తులు బరువులు తీయడం జరుగుతుందన్నారు. తక్కువ బరువు ఉన్న చిన్నారులను గుర్తించి అదనపు పోషకాహారాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలో అన్ని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతికుంట జలపతి, ఎంపిటిసి దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, అంగన్వాడీ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మమత చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సెపక్‌పత్రాలో బ్లూబెల్స్ విధ్యార్థినుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రస్థాయి 8వ సబ్ జూనియర్ బాలికల సెపక్ తక్రా చాంపియన్ షిప్‌లో కరీంనగర్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఆదివారం హైదరాబాద్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్‌లో జరిగిన పోటీల్లో జిల్లా బాలికల జట్టు అద్వితీయంగా రాణిం చింది. బ్లూబెల్స్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు జి.స్నిగ్ధ, బి.చరిష్మా చక్కని ఆటను ప్రదర్శించి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించారు. విద్యార్థినులను పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో బ్లూబెల్స్ పాఠశాల కరెస్పాండెంట్ జంగ సునీత మనోహర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఈటీలు, తల్లిదండ్రులున్నారు.

## దేశ ప్రజలందరిని ఏకం చేసేందుకే రాహుల్ గాంధీ పాదయాత్ర

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్**

**- మూడపల్లి నుండి తిప్పాపూర్ వరకు పాదయాత్ర**

చందుర్తి, ప్రభాతవార్త :




దేశంలో బిజెపి ప్రభుత్వం కుల మతాలను ప్రోత్సహిస్తుందని, కుల మత రాజకీయాలను పారద్రోలడానికి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ భారత జోడో పాదయాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టారని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. రాహుల్ గాంధీ చేపడుతున్న పాదయాత్రకు మద్దతుగా ఆది శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చందుర్తి మండలం మూడపల్లి నుండి వేములవాడ రాహుల్ గాంధీ మూడు వేల ఐదు వందల కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలు పెంచి సామాన్యులను మోసం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు పులి సత్యంగౌడ్, ముస్కు ముకుందరెడ్డి, ముస్కు పద్మా మల్లారడెడ్డి, నేతికుంట జలపతి, మ్యాకల గణేష్, గొట్టె ప్రభాకర్, పొద్దుపొడుపు లింగారెడ్డి, అంచ రాంరెడ్డి, అజయ్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పాష, బానాల రవీందర్‌రెడ్డి, మ్యాకల పర్శరాములు, కనకరాజు, దారం చంద్రంతో పాటు వివిధ హోదాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీధర్ బాబు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని రామయ్య పల్లి గ్రామం లోని పలువురి బాధిత కుటుంబాలను గురు వారం మంథని ఎమ్మెల్యే (ఏఐసీసీ కార్యదర్శి) దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరా మర్శించిన సానుభూతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని రామయ్యపల్లి (బుధవారం పేట్) గ్రామంకు చెందిన పలువురు ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను నాయకులతో కలిసి పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేసిన ఆయన కొత్త ఆర్థిక సహాయంను అందించారు.

**గ్రామంలోని వీధుల్లో పర్యటన..**

అదే విధంగా రామయ్యపల్లి గ్రామంలోని పలు వీధుల్లో మంథని ఎమ్మెల్యే (ఏఐసీసీ కార్యదర్శి) దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించి ఆయా వీధుల్లో నెలకొన్న సమస్యలను అడిగి ఆయన తెలుసుకున్నారు. అనతరం ఆయన మాట్లాడుతూ ఆయా సమస్యల పరిష్కరంకు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. ఆయన వేంట సర్పంచ్ దేవునూరి రజిత, పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

## ఉద్యోగాలలో వికాస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**- ఐసిఐసిఐ బ్యాంక్‌లో ఉద్యోగం సాదించిన తొమ్మిది మంది విద్యార్థులు**

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :



ఉద్యోగాల ఎంపికలో వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. ఐసిఐసిఐ బ్యాంక్‌లో తొమ్మిది మంది విద్యార్థులు ఉద్యోగాలు సాదించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యదిక కోర్సులను అందింస్తున్న వికాస్ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో విద్యార్థులు ఉద్యోగాలు సాదించడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అభినందించారు. నీట్, ఐసిఐసిఐ బ్యాంక్ ఆద్వర్యంలో మేనేజ్మంట్ తదితర పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు మొత్తం కళాశాలలో 169 మంది విద్యారు ్థలు హాజరు అయ్యారు. ఇందులో 9 మంది విద్యార్థులను ఎంపిక చేయగా వారికి గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ కళా చేతుల మీదుగా నియామాక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఎవరిపై ఆదాపడకుండ జీవించాలన్నారు. నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటూ కళాశాలలో అనేక కోర్సులు అందిస్తున్న కళాశాల యజమాన్యాన్ని చైర్‌పర్సన్ అబినందించారు. ఐసిఐసిఐ బ్యాంక్ పోస్టులకు తొమ్మిది మంది విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ పోస్టులకు సంవత్సరానికి 2.5 లక్షల నుంచి 3.5 లక్షల ప్యాకేజీ ఇవ్వనున్నట్లు బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ బాద్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్, జగన్ గౌడ్, విద్యార్థులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## కళాకారుల సంక్షేమ సంఘం కార్యవర్గం

చందుర్తి, ప్రభాతవార్త :




చందుర్తి మండల కళాకారుల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని గురు వారం ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా దొంగరి లక్ష్మీరాజం, కోకన్వీనర్‌లుగా లింగాల రాజిరెడ్డి, ముకుందం, జిల్లా సభ్యులుగా బుర్రి శంకరయ్యను ఎన్నుకున్నట్లు కళాకారుల సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్లా పోశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని మండల కార్యవర్గ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కల్లెడ నర్సయ్య, లచ్చయ్య, పత్తిపాక మల్లయ్య, రాజయ్య, మురళి, దేవయ్య, పుల్కం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలంతా 'రాహుల్' కు మద్దతుగా నిలవాలి

### పెద్దపల్లి డిసిసి ఆధ్వర్యంలో సంఘీభావ యాత్ర

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఏఐసిసి నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జూడో పాదయాత్రకు సంఘీభావంగా పెద్దపల్లి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఈర్ల కొమురయ్య ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లిలో సంఘీభావయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసరలు పెంచుతూ సామాన్య ప్రజలపై వస్తు సేవల పన్నుతో (జీఎస్టి) అదనపు భారాన్ని మోపాయన్నారు. ద్రవ్యోల్బణం నుంచి పౌరులకు ఉపశమనం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రతిపక్షాలను వేధించే విధంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 150 రోజులకు పైగా దాదాపు 3500 కిలోమీటర్ల వరకు చేపడుతున్న పాదయాత్రకు దేశ ప్రజలంతా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణవేణి రమేష్, ఓదెల జడ్పీటీసీ గంట రాములు, పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలిపాక సుజాత, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కె అక్బర్ అలీ, నాయకులు దన్నానాయక్, దామోదర్, సుతారి లక్ష్మణ్, ఎస్పి రాజయ్య, విజయ్‌కుమార్, ఉట్ల కిరణ్, రాజయ్య, బూతగడ్డ సంపత్, సుభాష్, శ్రీనివాస్, సయ్యద్ మస్రత్, శ్రీమాన్, కోల అనిల్‌కుమార్, దబ్బెట అనిల్, ఎంచర్ల తిరుమలేష్ తదితరులున్నారు.

## ఘనంగా గణపతి మహాభిషేకం, పల్లకిసేవా

### పల్లకి మోసిన మేయర్ సునీల్‌రావు దంపతులు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



కరీంనగర్‌లో గణపతి మహాభిషేకం ఘనంగా జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలోని 33వ డివిజన్ భగత్‌నగర్‌లో భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపంలో మహాభిషేకం జరిగింది. నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, అపర్ణరావు దంపతులు పాల్గొని స్వయంగా పంచామృతాలు, వివిధ రకాల పండ్లు, డ్రైఫ్రూట్, పండ్ల రసాలు, కుంకుమ, పసుపు, గంధంతో గణనాథునికి మహాభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప టెంపుల్ వద్ద ఆదర్శయూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణనాథునికి పల్లకి సేవా నిర్వహించారు. పల్లకి సేవలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, అపర్ణరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలతో పల్లకి సేవను ప్రారంభించారు. అనంతరం మేయర్ దంపతులు గణనాథునికి పల్లకి మోసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చారి, గాంధీ, ఆదర్శయూత్ సభ్యులు ఉయ్యాల శ్రీనివాస్, నరేందర్, విద్యాసాగర్, ధన్‌రాజ్, జిత్తు, సాయి, అరుణ్ తదితరులున్నారు.

## స్పందనలో ఘనంగా ఓనం ఫెస్టివల్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్ కాలనీలోని స్పందన మోడల్ స్కూల్‌లో గురువారం ఓనం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక ముగ్గు, వివిధ పువ్వులతో, రక రకాల పండ్లతో అలంకరించి విద్యార్థులకు ఓనం విశిష్టతను ఉపాధ్యాయులు పిఎస్.సురజా వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, రామక్రిష్ణ, ధనుంజయ్, వనిత, సుహాసిని, సునీత, సుధారాణి, అమల, అనూషతోపాటు విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

## విద్యార్థులకు యూనిఫాం అందజేత

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్పంచి పాటి దినకర్, ఎంపీటీసీ అరుణ్‌కుమార్ విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. తల్లితండ్రులు సర్కారు బడులకు తమ పిల్లలను పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మల్లారపు జోసఫ్, టీఎస్ఎంఎస్ ఎస్ఎంసీ చైర్మన్ రాజు, ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, అంగన్‌వాడీ టీచర్ వినయకుమారి, బాబు, శంకర్, సుదర్శన్ పాల్గొన్నారు.

## మా సమస్యలు తీర్చండి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



రేలే నిరహార దీక్షలతో అటు ఉద్యోగం ఇటు కూలీకి పోకుండా మారామని వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం వీఆర్ఏలు చేపట్టిన దీక్ష 46వ రోజుకు చేరింది. అసెంబ్లీ సాక్షిగా ప్రకటన ఇచ్చి వీఆర్ఏలను సీఎం మోసం చేస్తున్నాడని ఆరోపించారు. వెంటనే న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండలాధ్యక్షుడు నాంపల్లి, లక్ష్మీరాజం, హన్మాండ్లు, దేవేంద్ర, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న జిఎం దంపతులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా లోని బంగ్లాస్ ఏరియాలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద జిఎం ఎ.మనోహర్, సవిత మనోహర్ గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం అన్నదానం ప్రారంభించి స్వయం అన్నదానం చేశారు.



కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఏరియా రక్షణాధికారి జివిల్.ప్రసాద్, ఏరియా ఇంజనీర్ రాధాకృష్ణ రావు డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి దుర్గాప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులున్నారు.

## విఆర్ఎల పట్ల ప్రభుత్వానికి బాధ్యత లేదా ?

### - విఆర్ఎల మండల అధ్యక్షులు ముస్కుల శివ కుమార్

ముత్తారం, ప్రభాతవార్త.



విఆర్ఎల పట్ల ప్రభుత్వానికి బాధ్యత లేదా అని ఆర్ఎల మండల అధ్యక్షులు ముస్కుల శివ కుమార్ ప్రశ్నించారు. ముత్తారం మండల విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె 46వ రోజు గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రత్యక్ష వారసత్వ విఆర్ఎలు సుమారు 23వేల మంది 46 రోజులుగా సమ్మె చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లుగాఉండటం బాధాకరమని అన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో ఈ నెల 12, 13 తేదీల్లో జరిగే అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని, విఆర్ఎలకు న్యాయం జరిగే వరకు పోరాటం విరమించమని అన్నారు. కార్యక్రమంలో మండల విఆర్ఎల ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, ఉపాధ్యక్షులు నాగరాజు, కన్వీనర్ శివ, మండల విఆర్ఎలున్నారు.

## జాతీయ చేనేత ఐక్య వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నీలయ్య

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



జాతీయ చేనేత ఐక్య వేధిక తెలగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వలస నీలయ్యను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సంద ర్భంగా వలస నీలయ్య మాట్లాడుతూ జాతీయ చేనేత ఐక్య వేదిక ద్వారా చేనేత కార్మికుల పరిరక్షణ కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెతుకు సత్యం లకు నీలయ్య కృతజ్ఞతలు తెలిపారు. నీలయ్య నియామకం పట్ల పలువురు పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వెంకటేశ్వరా దేవాలయంలో ప్రత్యేక పైజలు చేసిన కొండగట్టు దేవాలయం డైరెక్టర్

గంగాధర,ప్రభాతవార్త..



కొండగట్టు దేవాలయం డైరెక్టర్ పుల్కం అనురాధ నర్సయ్య గురువారం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం లోని వెంకటేశ్వ రాస్వామి కళ్యాణ మహో త్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయంలో సౌకర్యాలు అడిగి తెలుసు కున్నారు. ఒద్యారం వినాయక మండలంలో నవరాత్రులలో బాగంగా పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండప కమిటి నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. ఈకార్యక్రమంలో గంగాధర సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలగౌడ్ ఉన్నారు.

## అవ్వా నేనే మీరు గెలిపించుకున్న బిడ్డను, ఏ ఆపద వచ్చినా నన్ను కలువండి

### మొక్కలు నాటుతున్న మహిళలతో మమేకమైన ఎమ్మెల్యే సుంకె సుంకె రవిశంకర్

గంగాధర,ప్రభాతవార్త..

అవ్వా మీకు ఏ ఆపద వచ్చినా కలువండి...నేను మీరు గెలించుకున్న బిడ్డనూ.. మీరు చెప్పిన పని తూచా తప్పకుండా చేసిపెడుతా.. ఏ ఆపద





ఉన్నా తీరుస్తా.... అంటూ చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ మహిళలతో మమేకమై ముచ్చటించారు. దీనితో మహిళలు ఆనందంలో మునిగి పోయారు. ఇది గురువారం గంగాధర మండలం జగిత్యాల-కరీంనగర్ ప్రధానారహదారిపై జరిగిన సంఘటన. మహిళలు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటుతుండగా అటువైపు వెళ్త వారిని చూసిన చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ కారు దిగి మహిళలతో ముచ్చటించారు. గుంతలు తవ్వారు. నేలపై కూర్చున్నారు. మహిళలు నాటిన మొక్కలను కాపాడాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మంచి గాలి దొరుకుతుందని అన్నారు. వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

# అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూళ్ళపై చర్యలు తీసుకోవాలి

**- బీజేవైయం మండల అధ్యక్షులు కుడుకల జనార్ధన్**
**- నిర్మాణంలో ఉన్న భవనాల సమీపంలో తరగతులు నడుపుతున్నా చర్యలు శూన్యం**
**- ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిస్తున్న ప్రయివేటు పాఠశాల యాజమాన్యం**



ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో తీసుకోవాల్సిన ఫీజుల యొక్క వివరాలు, పాఠశాలకు కావలసిన ప్రభుత్వ నియమ నిబంధన వివరాలు, ప్రైవేటు విద్యాసంస్థల్లో తరగతులు బోధిస్తున్న టీచర్ల యొక్క విద్యా అర్హతల వివరాలు, నూతనంగా పాఠశాల కోసం నిర్మిస్తున్న భవన నిర్మాణాల పర్మిషన్లకు సంబంధించిన వివరాలను తెలపాలని కోరుతూ ముస్తాబాద్ మండల బీజేవైఎం అధ్యక్షుడు కుడుకల జనార్ధన్ ఎంఈవో ఆఫీసులో సమాచార హక్కు ద్వారా కోరడం జరిగిందని మీడియాకు తెలుపుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో జరుగుతున్న అరాచకాలపై పలు ఆరోపణలు చేశారు. ఈ మధ్యకాలంలో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నా రని, ఓ పక్క భవన నిర్మాణాలు జరుగుతున్న సమీపంలోనే తరగతులు నడిపిస్తున్నా రని రేకుల షెడ్డుల్లోనే తరగతులు నడుస్తున్నాయని ఫైర్ సేఫ్టీ కాగితాలలోనే కనిపిస్తుంది కానీ ఓ స్కూల్లో ఎక్కడా కనిపించడం లేదని ఇటీవల ఓ స్కూల్లో అంత ఫీజు మేము కట్టలేమని ఓ తల్లి ఏడిస్తే వారి కన్నీరును కూడా కనీస మానవతా దృక్పథంతో చూడ కుండా ఇక్కడ ఏడవకూడదని ఆ పేరెం టును చీదరించుకోవడం దురదృష్టమని చాలా బాధా కరమని అన్నారు. మండలానికి ఇంచార్జి ఎంఈవో కాకుండా రెగ్యూలర్ ఎంఈవో ఉంటే పాఠశాలలపై పర్య వేక్షణ ఉంటుంది కావున వెంటనే రెగ్యూలర్ ఎంఈవోను నియ మించాలని ఈ సందర్భంగా ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు కళ్యాణ్ యాదవ్, కిట్టు యాదవ్, మండల ఉపాధ్యక్షులు బోయిని వేణు, జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఎల్.హర్షవర్ధన్‌రెడ్డి, బాలాజీ, జీవన్ పాల్గొన్నారు.

## వేములవాడలో నేడే నిమజ్జనం

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలో నేడు వినాయక నిమజ్జనం జరగనుంది. నిమజ్జనానికి గుడిచెరువు ప్రాంగణంలో మున్సిపల్, పోలీస్, రెవెన్యూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని వినాయక ఊరేగింపు జరిగే అన్ని కూడళ్లలో విద్యుత్ లైట్లు అమర్చారు. రోడ్లపై ఉన్న చిన్నచిన్న గుంతలను మట్టితో పూడ్చివేశారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో భారీకేడ్లు ఏర్పాటు చేశారు. భారీ క్రేన్లను సిద్దంగా ఉంచారు. నిమజ్జనం ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

**నిమజ్జనానికి భారీ పోలీస్ బందోబస్తు**

నేడు జరిగే వినాయక నిమజ్జనం ఉత్సవాలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే నేతృత్వంలో డీఎస్పీ, సీఐలు బందోబస్తు నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన 200లకు పైగా విగ్రహాలను నిమజ్జనం ప్రాంతానికి సురక్షితంగా తరలించేందుకు వినాయక మండపాల నిర్వాహకులకు రెండు రోజుల ముందుగానే అన్ని జాగ్రత్తలు సూచనలు చేశారు. నిమజ్జనంలో డీజేలను నిషేధించారు. ఉదయం నుండి ప్రారంభమయ్యే నిమజ్జనం ఉత్సవాలు రాత్రి 10 గంటలకల్లా పూర్తయ్యేలా పోలీసులు కార్యచరణ రూపొందించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలు జరిగేందుకు పట్టణ ప్రజలు వినాయక మండపాల నిర్వాహకులు సహకరించాలని సిఐ వెంకటేష్ కోరారు.

## ఎమ్మెల్యే కోలుకోవాలని వినాయక సన్నిధీలో ప్రత్యేక పూజలు చేసిన శ్రీకాంత్ గౌడ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం మడక గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక సన్నిధీలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలను టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు, ఓదెల మల్లన్న ఆలయ డైరెక్టర్ మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ చేశారు. అనంతరం వారు నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం తపించే ఎమ్మెల్యే పెద్దపల్లిలో నిర్వహించిన బహిరంగ సభ అనంతరం వైరల్ ఫీవర్‌తో హస్పటల్‌కి వెళ్ళి చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ఆ గణనాధుడిని వేడుకున్నారు. రానున్న ఎన్నికలలో కూడా ముచ్చటగా మూడోసారి గెలవాలని ఆ విగ్నేశ్వరుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షులు ఉళ్ళెంగుల పవన్, భోగి రాజ్ కుమార్, పూసల వెంకటేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర దేవస్థానం చెరువును జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వినాయక నిమజ్జనాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు సిబ్బందితో పాటు మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఫైర్ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జనం జరిగే రహదారులలో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. దారి మళ్లింపు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుశాఖ తరపున ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో నిమజ్జనం జరిగే స్థలాలు, శోభాయాత్ర జరిగే ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సీసీ కెమెరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. దీనిని ఒక ప్రత్యేక బృందం కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిమజ్జనం జరిగే ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని ఏదైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేస్తామని ఎస్పీ తెలిపారు. నిమజ్జన సమయంలో డీజేలు వినియోగించరాదని, ఊరేగింపులో మద్యం సేవించరాదన్నారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచారి, పట్టణ సిఐ వెంకటేష్, రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## గోపరపల్లిలో ఇసుక లారీలను అడ్డుకున్న సర్పంచ్, ఎంపిటిసి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో ఇసుక లారీలను గ్రామస్థులతో కలిసి సర్పంచ్ కర్క మల్లారెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ... ఇసుక రీచ్‌ల నుండి లారీలు నేరుగా సుల్తానాబాద్ వైపు పోయే లారీలన్ని గోపరపల్లి మీదుగా గుంపులకు పోతున్నాయి. అధిక లోడ్‌తో వెళ్ళే లారీల వల్ల రోడ్లన్ని చెడిపోతున్నాయి. దీని మీద ఇసుక రీచ్‌లపైన కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్క మల్లారెడ్డి, ఎంపిటిసి లావణ్య, నారాయణ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-కల్వకుంట్ల సుజిత్‌రావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ నాయకుడు కల్వకుంట్ల సుజిత్‌రావు తెలిపారు. గురువారం పట్టణంలోని వి కింగ్స్ యూత్, ఓం స్నేహయూత్ ఆధ్వర్యంలో గణపతి మండపాల వద్ద వినాయకుడికి సుజిత్‌రావు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం యూత్ సభ్యులు కాంగ్రెస్ నాయకుడు కల్వకుంట్ల సుజిత్‌రావును శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకోసం ఎదురుచూస్తున్నారాని, భావి భారత ప్రధాన రాహుల్ గాంధీ మహిళలకు వంటగ్యాస్, సిలిండర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500లకే ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీని బలపరచాలని కోరారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ కల్వకుంట్ల సుజిత్‌రావు వెంట ఉండి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫిషర్మేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక డైరెక్టర్ కల్లెడ గంగాధర్, మామిడి రాజశేఖర్‌రెడ్డి, మోగిలి రాజేంధర్, శ్రీకాంత్, శిరీష్, శైలేష్, రాజేష్, ప్రసాద్, చందు, సుమన్, చిరంజీవి, మక్కల మాధవ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈటల అనుచిత వ్యాఖ్యలపై దళితుల ధర్నా

**- దిష్టి బొమ్మ దగ్ధం**

వీణవంక, ప్రభాత వార్త:

హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల దళితుల పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం వీణవంక మండల కేంద్రంలో మండలంలోని దళితులు ధర్నా నిర్వహించి అనంతరం ఈటల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెరాస నాయకులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల భారత కమ్యునిస్టు పార్టీ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి మాతృమూర్తి ఈశ్వరమ్మ గత నాలుగు రోజుల కిందట మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం రోజున బాధిత కుటుంబ సభ్యులను, వారి నివాస గృహంలో ఓదార్చి ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, నాయకులు సాంబారి కొమురయ్య, పన్యాల శ్యాంసుందర్‌రెడ్డి, రామోజు కృష్ణమాచారి, ఎండీ సర్వర్‌పాషా, బెజ్జంకి అంజయ్య, బుర్ర శ్రీనివాస్, తోట సతీష్, తాళ్ళపెల్లి తిరుపతి, పోటు మల్లారెడ్డి, వంతడ్పుల దిలీప్‌కుమార్, పెసరి శ్రీనివాస్, నాగెల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు ద్వారా వివరాలు కోరిన బీజేపీ నాయకులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్రం నుండి వచ్చిన నిధుల వివరాలు, అలాగే రాష్ట్రం నుండి వచ్చిన నిధుల వివరాలు, గ్రామాలకు కేంద్రం నుండి వచ్చిన నిధుల వివరాలు, మండల వ్యాప్తంగా గ్రామాల్లో నిర్మించిన స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికలకు కేంద్రం, రాష్ట్రం నుండి వచ్చిన నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను కోరుతూ బుధవారం రోజున ఎంపిడీఓ ఎం నర్సయ్యను సమాచార హక్కు చట్టం ద్వారా బీజేపీ పార్టీ నాయకులు అడిగారు. ఈ సందర్భంగా వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా ఇవ్వాలంటూ భారతీయ జనతా పార్టీ నాయకులు కోకారు. ఇందులో పార్టీ మండల అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి పోలోజు సంతోష్, పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంది శంకర్, బోయిని వంశీకృష్ణ, పెంథోట రఘు, బుద్దార్థి మహేందర్, నాయకులు పొన్నం శ్రీనివాస్, బోయిని ప్రశాంత్, గునుకుల మధుసూదన్ రెడ్డి, రమేష్ యాదవ్, ముంజ చంద్రయ్య, గూళ్ళ కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్, గార్డాసు సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్ల కార్యక్రమ స్థలంను పరిశీలించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఈనెల 10న వినాయక నిమజ్జనంను పురస్కరించుకుని పట్టణంలోని వట్టి వాగు వద్ద వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న స్థలంను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే ్య మాట్లాడుతూ త్వరత్వరగా పనులు పూర్తి చేయాలని గణపతి నిమజ్జనానికి ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని అదే విధంగా వర్షం పడిన గణపతి నిమజ్జనంకు వచ్చి వాహనాలు దిగబడకుండా నాణ్యత గల పనులు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్, ఆధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, సిఐ శ్రీనివాస్, కమీషనర్ సల్వాది సమ్మయ్య, ఎసై ్స సదాకర్, కౌన్సిలర్ కిషోర్, మార్గం గంగాధర్, మున్సిపల్ సిబ్బంది రాజ్‌కుమార్, ఏఈ అరుణ్‌కుమార్, నాయకులు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధక సిబ్బంది పాల్గొన్నారు.

## నెలలు గడుస్తున్నా గ్రామాల్లో వెలగని హైమాస్ లైట్లు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాలకు ప్రభుత్వం మంజూరు చేసిన హైమాస్ లైట్లు నెలలు గడిచినా బిగించకుండా అలంకారప్రాయంగా పడి, తుప్పు పట్టి ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అంటున్నారు. ఇక పీచుపల్లి గ్రామంలో మూడు హైమస్ లైట్లు బిగించకుండా దానికి సంబంధించిన పొడవైన ఐరన్ స్థంబాలు గ్రామంలో మూడు చోట్లలో కింద పడవేసి ఉన్న దృశ్యాలు గురువారం రోజు ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఇట్టి విషయంపై సంబంధిత గ్రామ సర్పంచ్‌ను వివరణ కోరగా గత కొన్ని నెలల నుండి హైమస్ లైట్లను బిగించమని సదరు కాంట్రాక్టర్‌ను అడిగితే స్పందించడం లేదని అంటున్నారు. మంజూరు కాబడి సంవత్సర కాలం దాటుతున్న పట్టించుకునే నాయకులు, అధికారులు లేకపోవడం బాధాకరమంటున్నారు. ఇప్పటికైనా స్పందించి హైమస్ లైట్లను వెంటనే ఏర్పాటుచేయాలని పీచుపల్లి గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వ సొమ్మును ఇలా పనికి రాకుండా పాడు చేయడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఏఐసి పిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర చేస్తున్న సందర్భంగా రాహుల్ గాంధీ పాద యాత్రకు సంఘీభావం తెలిపి మద్ధతుగా హుజురాబాద్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి ఆధ్వర్యంలో జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు కలిసి గురువారం అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నుండి జమ్మికుంట గాంధీ చౌక్ వరకు పాదయాత్ర చేశారు. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని, కాంగ్రెస్ పార్టీ బలోపేతాన్ని చేస్తుందని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, ఫిషర్ మాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్, పింగిళి రాకేష్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, మాజీ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు సదయ్య, మండల నాయకులు కనుమల్ల రామకృష్ణ, ఇంగిలే రామారావు, పూదరి శివ గౌడ్, కొండల్ రెడ్డి, సాయి భూషణ్, సదానందం, అయోధ్య పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కేంద్రం కుట్ర

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెగడపల్లి - ప్రభాతవార్త :



ప్రధాని నరేంద్ర మోదికి పేదల కష్టాలు తెలియవని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్లు, కళ్యాణ లక్ష్మీ చెక్కులను గురువారం సాయంత్రం వెల్మ పంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు ఆమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. రాష్ట్రంలో నిరుపేదలకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్న తరుణంలో వీటన్నింటిని రద్దు చేసే యోచనలో బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారాన్ని రైతులు, భూ యజమానులకు అందుబాటులో తెచ్చిన ధరణిని రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ నేతలు పేర్కొనడం హాస్యాస్పదమాన్నరు. ఆరు నూరైన తెలంగాణలో ప్రస్తుతం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలు, కార్యక్ర మాలను ప్రభుత్వం కొనసా గిస్తుందన్నారు. బడా వ్యక్తులకు లబ్ధి చేకూరేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోదని విమ ర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న కుటుంభాలలో 48 శాతం మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. దేశంలో వరి సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు దావ వసంత, డీపీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతుబంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, తహసీల్ధార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, నాయకులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:



ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులను ప్రగతి పదంలో ముందుకు తీసుకెళ్ళాలని కస్తూరిబా పాఠశాలల జిల్లా కో ఆర్డినేటర్ జి. కృపారాణి సిబ్బందిని ఆదేశించారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించారు. కస్తూరిబా పాఠశాలలో విద్యార్థుల భోధనలపై విద్యార్థులను అడిగి తెలుసుకుని ఉపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి ప్రగతి పదంలో ముందు ఉంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారిని జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

### - కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని ప్రతి గ్రామంలో వాడవాడలా వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న గురువారం మండల వ్యాప్తంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కాగా వీణవంక మండల కేంద్రంలోని కురుమ వాడలో సర్పంచ్ నీలకుమార్, నర్సింగాపూర్ గ్రామంలోని శివాలయంలోని గణపతి నవరాత్రి ఉత్సవాలలో సర్పంచ్ సౌజన్య తిరుపతి రెడ్డిలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా నర్సింగాపూర్‌లో ఎస్ఐ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. కాగా గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి రోజు స్వామివారికి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక సర్పంచ్ నీల కుమారస్వామి, బేతిగల్ సర్పంచ్ సారయ్య, ఉప సర్పంచ్ భానుచందర్‌తో పాటు వివిధ గ్రామాల నిర్వాహకులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# దళిత వ్యతిరేకి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

### - దళితులను, పేద ప్రజలను మోసం చేస్తున్న ఈటల
### - ఈటలకు దమ్మంటే కేంద్రం నుండి దళితులకు 10 లక్షలు ఇప్పించాలి
### - ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



దళిత వ్యతిరేకి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు గురించి దళితులను అవమానపరిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టి బొమ్మను గురువారం జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... దళితుల పట్ల ప్రేమ ఉంటే మీరు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ నుండి కేసీఆర్ ఇస్తున్నటువంటి పది లక్షలే కాకుండా ఆదనంగా వారికి మరో పది లక్షలు ఇప్పించి సహాయం చేయాలని కేసీఆర్‌ని, తెలంగాణ ప్రభుత్వాన్ని, దళితులను అవమానించే విధంగా మాట్లాడకూడదని ఈటల రాజేందర్‌ను హెచ్చరించారు. దళితులను పేద ప్రజలను మోసం చేస్తున్నడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, ఆలేటి శ్రీరామ్, అంబాల రాజు, కౌన్సిలర్లు రావికంటి రాజ్‌కుమార్, మద్ది లావణ్య, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, జుగురు సదానందం, దయ్యాల శ్రీనివాస్, మేడిపల్లి రవీందర్, కుతాడి రాజయ్య, దేశిని సదానందం, భోగం వెంకటేష్, దళిత సంఘాల నాయకులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ - 2022 ఫలితాల్లో ఆల్ఫోర్స్ ప్రభంజనం

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** గురువారం ప్రకటించబడిన నీట్ - 2022 ఫలితాలలో ఆల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో అద్భుత మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. స్థానిక కొత్తపల్లి ఆల్ఫోర్స్ ఇ - టెక్నోలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి హాజరై ర్యాంకులు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల అకుంటిత దీక్ష పట్టుదల కృషి వల్ల ఆల్ఫోర్స్ నీట్ - 2022లో ఇంతటి ఘన విజయం సాధించిదన్నారు. ర్యాంకులు సాధించిన వారిలో దోమల అనుష్క 650 మార్కులతో అగ్రస్థానంలో నిలువగా యం. రుషిదర్ 614 మార్కులు, మహామ్మద్ హజ్జా అసద్ 571 మార్కులు, జి. అక్షర 563, ఆర్. నిఖిల 552, టి. శ్రీ అక్షిత 548, టి. శ్రీవాణి 545, దిల్షాదెమెహజాబిన్ 541, ఎన్.







మెర్లినోజ్యోతి 537, కె. వర్ష 536, యం. జ్ఞానద 532, ఎస్. శివాత్మిక 529, సయ్యద్ అలీ యమిన్ 523, వి. రష్మిత 523, సిహెచ్ సాత్విక 520, మదీహవాసి 515, యుస్రాఫాతీమా 508, జి. సాత్విక 503, హెచ్. అపూర్వ 499, బి. సహస్ర 499, బి. వైష్ణవి 496, యం. ధిక్షిత ప్రియా 489, ఆర్. స్రవంతి 483 మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు సుమారుగా 50 మంది విద్యార్థులకు ఎంబిబిఎస్ సీటు సాధించే మార్కులు తెచ్చుకోవడం జరగిందన్నారు. 500 ఆపై మార్కులు 18 విద్యార్థులు, 400 ఆపై మార్కులు 52 మంది విద్యార్థులు సాధించినట్లు, ఐపిఈలో 468 మార్కులతో రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలవడంతో పాటు ఐఐటి (మేన్)లో 400 మంది అప్లై విద్యార్థులు అద్భుత మార్కులతో ఐఐటి(అడ్వాన్స్డ్) కి అర్హత సాధించారని పేర్కొన్నారు. ఎంసెట్ 2022లో సైతం అనేక మంది విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జోష్ నింపిన ఆల్ఫోర్స్ జోష్

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ - టెక్నో ప్రాంగణంలో గురువారం ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలల " జోష్ " పేరుతో సాంస్కృతిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజల్వన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. నేటి పోటి







ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని అందులో పాల్గొనడానికై ఆసక్తితో ఉండాలని పేర్కొన్నారు. 2020 - 21 కరోనా మహామ్మరి వలన తీవ్ర నష్టం జరిగిందని, విద్యార్థులు ఎంతో కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు అడుగులు వేయాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి " జనని - జనని ", ఛలో ..... ఛలో వచ్చిందమ్మా... ఆనందం తెచ్చిందమ్మ ", స్నేహితుడా... ఓ స్నేహితుడా " "ఓయ్ బాటసారి... చూద్దామా మన వేడుకలకు చాలా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఆధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ ఇ - టెక్నోలో ఎతికల్ కెరీర్ గైడెన్స్ ప్రారంభం






**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ - టెక్నో పాఠశాల మైదానంలో గురువారం ఎతికల్ కెరీర్ గైడెన్స్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఐపియస్ వి. లక్ష్మినారాయణ, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరమని వారి విజయంలో కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు సమయస్ఫూర్తి, చక్కటి అవగాహణకు ఏర్పచాలని, వివిధ రకాల పుస్తకాలను పఠించడం వలన జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. భారతదేశం గర్వపడేలా కృషి చేసిన మాజీ భారత రాష్ట్రపతి, భారత రత్న స్వర్గీయ అబ్దుల్ కలాం ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయ కర్త జి. శివ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

### - ధరణి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి అధికారులతో జూమ్ వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి.రవి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులలో జాప్యం ఉండకుండా పంపిణీని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి ద్వారా ఆన్‌లైన్‌లో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలని తహశీల్దారులకు ఆదేశించారు.ఏఏ గ్రామాల్లో ఏఏ సర్వే నెంబర్లు జెన్యూన్‌గా ఉన్నాయో మీసేవ ఆపరేటర్‌తో కలిసి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రిపోర్ట్ సమర్పించాలని



అధికారులకు సూచించారు. ధరణిలో పేరు మార్పు,భూమి స్వభావం యొక్క మార్పు, భూమి వర్గీకరణ మార్పు,భూమి రకం మార్పు,విస్తీర్ణం సవరణ,మిస్సింగ్ సర్వే/సబ్ డివిజన్ నెంబర్,నేషనల్ ఖాతా నుండి పట్టా భూమిగా బదిలీ చేయడం,భూమి వినియోగాన్ని నాలా నుండి వ్యవసాయానికి మార్చాలని, ప్రజావాణి ద్వారా వచ్చిన సమస్యలు పెండింగ్‌లో లేకుండా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆధేశించారు. బి.ఎల్.ఓ లకు ఎన్నికల గురించి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మీటింగ్‌లో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,ఎల్‌డియం వెంకట్‌రెడ్డి, ఏడి మైన్స్ విజయ్ కుమార్,ఆర్‌డివోలు మాధురి, వినోద్‌కుమార్, కలెక్టరేట్ సుపరిడెంట్లు, అధికారులు, తహశీల్దార్లు, నాయాబ్ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పోలీసుల భారీ బందోబస్తు



**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** వినాయక నిమజ్జనాన్ని ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కరీంనగర్ కమిషనర్ సత్యనారాయణ సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన చేసిన నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు. గణేష్ నిమజ్జనానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గణేష్ వేడుకల్లో భాగంగా ఎక్కడా సమస్య రానివ్వకూడదని, ఈ విషయంలో పోలీసులతో పాటు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. గణేష్ నిమజ్జనానికి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని కమిషనర్ తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.

**పోలీసుల భారీ బందోబస్తు:** గణేష్ నిమజ్జనం సంధర్భంగా కమిషనరేట్ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో జరిపే నిమజ్జనోత్సవ కార్యక్రమానికి వివిధ స్థాయిలకు చెందిన 550 మంది పోలీసులను వినియోగిస్తున్నామని పోలీసు కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. అడిషనల్ డిసిపి స్థాయికి చెందిన అధికారులు ఇద్దరు, ఏసిపి స్థాయి అధికారులు 7, ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారులు 19, ఎస్ఐ స్థాయి అధికారులు 40, ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్స్ 150, వాలంటీర్లు 300, క్యూ ఆర్‌టితో పాటు వివిధ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగిస్తున్నామని వివరించారు. శుక్రవారం జరుగనున్న నిమజ్జనం కార్యక్రమంలో కమిషనరేట్ వ్యాప్తంగా 2789 విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారని తెలిపారు. నిమజ్జనం సంధర్భంగా కరీంనగర్‌లోని మానకొండూర్, చింతకుంట, కొత్తపెల్లి ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరిగిందని చెప్పారు. కమిషనరేట్‌లోని వివిధ ప్రాంతాల్లో కూడా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

## జాతీయస్థాయి కరాటేలో పారమిత విధ్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త** నగరంలోని మంకమ్మతోటలో గల పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల హన్మకొండలో నిర్వహించిన 2వ నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీలలో వివిధ విభాగాలలో పథకాలను సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ తెలిపారు. 5వ తరగతి విధ్యార్థులు ప్రణవ్‌సాయి, ఎస్ రుషి రజత పతకాలను సాధించారు. 3 వ తరగతి విధ్యార్థి ఎస్.రుషికేష్ కాంస్య పతకం సాధించారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే చాంపియన్‌షిప్‌లో కుమిటి, కటా విభాగంలో 1వ తరగతి విధ్యార్థి సయ్యద్ మహమ్మద్ అనాస్, 6వ తరగతి విధ్యార్థి జి.అశ్వంత్, 7వ తరగతి విధ్యార్థులు, వి.శశాంక్, పి.సహాన్, ఇ.నిక్షిప్త సాయి. డి.శ్రీజ్ఞాన్‌లు రజత పతకాలను సొంతం చేసుకున్నారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, రాకేష్, ప్రసూన, అనుకర్‌రావు, వినోద్‌రావు, వియుయం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు, ఆనంద్‌కమలాకర్, ప్రశాంత్ కుమార్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు, విధ్యార్థులను అభినందించారు.

## బిటెక్ ఫలితాల్లో ట్రినిటీ ప్రభంజనం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జెఎన్‌టియూహెచ్ బిటెక్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ట్రినిటీ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం ప్రకటించిన బిటెక్ ఫలితాలలో పెద్దపల్లి ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు జిల్లా మొదటి ర్యాంకులు సాధించి మరోసారి పెద్దపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలిపినట్లు ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో మారం కల్పన 92.7, పెద్ది అన్విత 86.4, కూస పూజిత 85.1, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఆడపు అమృత 86.7, గుర్రాల సిందూజ 85.5, మేకల హరితికి 82.5, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో నుగిళ్ల వైశాలి 80.5 సాధించి అగ్రస్థానంలో నిలిచారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేషన్, డైరెక్టర్ అశోక్ కుమార్ ఏవో సురేష్, హెచ్‌వోడి వెంకటస్వామి, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఓటు హక్కు వాల్ పోస్టర్‌లను అవిష్కరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదికారులకు సూచించారు.పారదర్శక ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు వీలుగా మరణించిన వారి వివరాలను సేకరించాలని సూచించారు.నకిలీ ఓటర్ల బెడదను తొలగించుకునేందుకు ప్రతి ఓటరు ఆదార్ కార్డ్‌ను అనుసందానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఎస్‌విఈఈపి పేరిట ఓటు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేలా చైతన్య



కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ అదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి రవీందర్,డిపిఆర్‌వో దశరథం, జిల్లా అదనపు డిఆర్‌డివో మదన్‌మోహన్,ఎన్నికల ఉప తహాశీల్దార్ రెహామాన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి
- వినాయక మండపాలను సందర్శించిన మేయర్

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా శుక్రవారం వినాయక నిమజ్జనాలను మండప నిర్వాహకులు ప్రశాంతంగా జరుపుకోవాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం కరీంనగర్‌లోని 33వ డివిజన్‌లో పలు వినాయక మండపాలను సందర్శించారు. మహదేవ్ యూత్‌క్లబ్, చైతన్య క్లబ్ ఆద్వర్యంలో ప్రతిష్టించిన గణనాథులకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మండపాల వద్ద అన్నదానం ప్రారంభించి భక్తులకు వడ్డించారు. భక్తి శ్రద్దలతో గణనాథులను నిమజ్జనానికి తరలించాలని కోరారు. నగరంలో తరతరాలుగా ఆనవాయితీ ప్రకారం





టవర్‌సర్కిల్ 1వ నెంబర్ గణనాథుని నిమజ్జనానికి తరలించిన అనంతరం నగరంలోని మిగితా మండపాల వినాయకులను తరలించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. మానకొండూర్, చింతకుంట, కొత్తపల్లి పాయింట్ల వద్ద నగరపాలక సంస్థ ద్వారా గణనాథుల నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించామన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద చుట్టూ బారికేడింగ్, లైటింగ్ సిస్టమ్, మైక్ సిస్టమ్, భారీ విగ్రహాల కోసం క్రేన్ యంత్రాలను కూడా అమర్చామన్నారు. భక్తులకు ప్రత్యేకంగా మంచి నీటి వసతి కల్పించి రక్షణ కోసం గజ ఈతగాళ్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద నగరపాలక సంస్థ నుంచి ప్రత్యేక పర్యవేక్షణ కోసం నిమజ్జనం పాయింట్ల వారీగా అధికారులను కూడా నియమించామన్నారు. పారిశుద్ధ్య కార్మికులు షిఫ్టులవారీగా విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. గతంతో పోలిస్తే నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టామన్నారు.

# రాష్ట్రంలో అసమర్ధ పరిపాలన కొనసాగుతుంది

- సిఎం కెసిఆర్ మాటలకే పరిమితం చేతలలో శూన్యం
- బిజెపి టీఆర్ఎస్ రెండు ఒక్కటే
- రాష్ట్ర పునర్విభజన చట్టం అమలులో సిఎం కెసిఆర్ నిర్లక్ష్యం
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వ కార్యాలయాలకు ఉచితంగా విద్యుత్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అసమర్ధ పరిపాలనతో రాష్ట్రం అప్పులతో పాటు అన్ని రంగాలలో వెనుకపడిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్బంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులకు పెన్షన్లు ఇవ్వకుండా 44 నెలలు తెలంగాణ ప్రభుత్వం గోస పోసుకుంటుందని,టిఆర్ఎస్ ప్రచార ఆర్భాటానికే ప్రాధాన్యం ఇస్తుందని,కాంగ్రెస్ పాలనలో ప్రవేశపెట్టిన పథకాల పేర్లు మార్చి,ప్రచార ఆర్భాటం చేస్తుందని విమర్శించారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంగ్రెస్ మ్యానిఫేస్టోలో వృద్దులు,బీడి కార్మికులుకు 2000,వికలాంగులకు 3000 పెన్షన్ ఇస్తామంటే మంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారని గుర్తు చేశారు.రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించలేని అసమర్ధ సిఎం కేసిఆర్ అని జీవన్‌రెడ్డి విమర్శించారు.బొగ్గు,నీరు అందుబాటులో ఉన్నవద్దే విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సి ఉండగా,కమీషన్ల కోసమే యాదాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు.టిఆర్ఎస్ బిజెపి సంకలో ఉండి నోట్లరద్దు మొదలుకొని బిజెపి అన్ని కార్యక్రమాలకు మద్దతు ఇచ్చిందని అన్నారు.ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్ హక్కని,వైఎస్ఆర్ మొదటి సంతకం ఉచిత విద్యుత్,రైతుల విద్యుత్ బకాయిల రద్దు పైలుపై సంతకం చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పాలనలో గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చామని,అసలైన హిందుత్వవాది అని చెప్పుకుంటున్న సిఎం కెసిఆర్ గణేష్ మండపాలకు విద్యుత్ సరాఫరా చేసేందుకు డిడిలు కట్టించడం ఇదేమి హిందుత్వం అని నిలదీశారు.2014 తర్వాత పిఎఫ్ తీసుకోవడం బీడీ కార్మికులు చేసుకున్న పాపమా అని నిలదీశారు.టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై ఉన్న శ్రద్ధ డబుల్ బెడ్‌రూంలపై లేదని విమర్శించారు.అర్హులందరికి పెన్షన్ మంజూరు అధికారం కలెక్టర్లకు ఇవ్వాలని, వితంతువులకు ,వృద్ధులకు.బీడి కార్మికులకు పెన్షన్ మంజూరు అధికారం కలెక్టర్లకు ఇవ్వాలని కోరారు. కళాణలక్ష్మి, షాదిమూబారక్ లబ్దిదారులకు,రేషన్ కార్డులు కొత్త వారికి జారీ చేయాలని అన్నారు.బాలిక సంరక్షణ పథకం కింద 2 లక్షల ఇస్తే ఈ పథకాన్ని రద్దుచేసి పేరు కళ్యాణలక్ష్మిగా మార్చి 1 లక్ష మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్ ప్రభుత్వ కార్యాలయాలకు ఇస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,కొత్త మోహన్, దుర్గయ్య,జున్ను రాజేంధర్, రాధకిషన్, మహిపాల్, బాస మహేష్, సాయి పాల్గొన్నారు.



# నిమజ్జనం ఏర్పాటును పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని చింతకుంటలో వినాయక నిమజ్జనం ఏర్పాటును మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ గత 4 రోజుల నుండి శానిటేషన్,ఇంజనీరింగ్,ఎలాక్ట్రిషన్ డిపార్ట్‌మెంట్‌ల కో ఆర్డినేటర్ తీసుకుని పనులు చేస్తున్నామని పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా చింతకుంట చెరువులోని పిచ్చి మొక్కలు గడ్డి తొలగించామని పేర్కొన్నారు.రహదారుల మధ్య గుంతలు ఉన్న చోట్లలో గ్రావెల్,డస్ట్ ఎక్కడికక్కడ అన్ని వార్డులో ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ సంవత్సరం కొంత ఇబ్బంది ఉన్న ఏరియా ధిన్మానీ,ఒల్డ్ బస్టాండ్,జాంబీ గద్దె దగ్గరలలో సిసి ప్యాచెస్ పనులు పూర్తి చేశామని చెప్పారు.ఇంకా గుంతలు ఉంటే ఇన్స్పెక్షన్ చెయ్యాలని అధికారులకు సూచించారు.మొత్తం 4 క్రేన్లు ఏర్పాటు చేశామని,కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,స్టాఫ్ కో ఆర్డినేషన్‌తో ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పంబాల రాము,కుసరి అనిల్,కో ఆప్షన్ రియాజ్,డీఈ రాజేశ్వర్,ఏఈ శరన్‌తేజ,అనిల్ ఎస్ఐ ఎల్లం,అశోక్‌రాము,నాయకులు వొల్లపు మల్లేషం,వొద్ది రాంమోహన్,బలే శంకర్,మేక పవన్,హైమద్,వొల్లెపు మొగిలి,కూతురు శేఖర్,కొలగాని సత్యం,గుమ్ముల అంజయ్య,జుంబర్తి శంకర్,గంగపుత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి 56వ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. జిఎం కల్వల నారాయణ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ఫుట్ బాల్, చెస్, క్యారమ్, హాకీ, బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్, అథ్లెటిక్, త్రోబాల్, స్విమ్మింగ్, పటిల్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ తదితర పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆటలతో ప్రతీ ఒక్కరికి మానసిక ఉల్లాసం కలిగి శారీరక శ్రమను మరిచిపోవడానికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు. ఆటలలో పాల్గొనే వారికి శారీరక శ్రమ దరిచేరకుండా శరీర సౌష్టవం పెంపొంది ఏ జబ్బులు దరిచేరవని, వీటి వలన మనిషిలో చురుకుదనం, ఆరోగ్యం, గెలుపోటములపై ఆసక్తి ఏర్పడి ఒక పోటీ తత్వం, సాధించాలనే తపన పట్టుదల పెంపొందుతాయని తెలిపారు. పోటీలకు అధ్యక్షులు జిఎం కల్వల నారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్ఓటూజిఎం ఎం.రామోహన్, చీఫ్ కో ఆర్డినేటర్‌గా డిజిఎం సిహెచ్.లక్ష్మినారాయణ, సెక్రటరీగా బంగారు సారంగపాణి సీనియర్‌పీవో, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగ హెచ్.రమేష్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్ వైజర్, ఎస్.సత్యనారాయణ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గంద్ర దామోదర్ రావు, ఎస్ఓటూజిఎ ఎం.రాంమోహన్, చీఫ్ కోర్డినేటర్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఆర్జీ 1 స్పోర్ట్స్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, సిఎంఓఎఐ ప్రధాన కార్యదర్శి దేవిడ్, ఎజిఎం ఎక్స్‌ప్లోరేషన్ శివ నారాయణ, డిజిఎం సివిల్ నవీన్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, సర్వే అధికారి పి.ప్రభాకర్, ఫారెస్ట్ అధికారి అభిలాష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఎస్ఈఈ అండ్ ఎం దాసరి శ్రీనివాస్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ, స్పోర్ట్స్ కోచ్, అధిక సంఖ్యలో క్రీడాకారులున్నారు.

# మానకొండూరు చెరువు కట్ట వద్ద గణేష్ నిమజ్జనం భారీ ఏర్పాట్లు

**మానకొండూరు,ప్రభాతవార్త :** మానకొండూర్ మండల కేంద్రంలోని గ్రామ చెరువు కట్ట వద్ద శుక్రవారం జరిగే గణేష్ నిజమ్జనానికిఇ, కరీంనగర్ మున్సిపల్ కమీషనర్, మండల అధికారుల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు చేపట్టి, మానకొండూరు చెరువులో నిమజ్జనం చేపట్టనున్నారు. మానకొండూరు చెరువులోకి కరీంనగర్ పట్టణంలోని వందలాది విగ్రహాలతో పాటు మానకొండూర్, తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాలలో నుండి నిమజ్జనం కోసం భక్తులు తరలిరానున్నారు. మానకొండూర్ చెరువు కట్ట వద్ద భక్తుల సౌకర్యం కోసం మూడు భారీ క్రేన్లు, విద్యుత్ దీపాలు, భారి గేట్లు, పోలీస్ బందోబస్తుతో పాటు పలు సౌకర్యాలను అధికారులు చేపట్టారు. మానకొండూరులో జరిగే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కరీంనగర్ మేయర్ సునీల్‌రావు, అడిషనల్ డీసీపీ చంద్రమోహన్ పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, పలు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీపీ సులోచన శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**
**మానకొండూర్ సీఐ రాజ్ కుమార్**

మానకొండూరు చెరువు లో శుక్రవారం జరిగే గణేష్ నిమజ్జనాన్ని మండల



ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మానకొండూరు సీఐ రాజ్ కుమార్ గురువారం తెలిపారు. మానకొండూర్ చెరువు కట్టవద్ద జరిగిన గణేష్ నిమజ్జనం వద్ద కరీంనగర్ సీపీ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణేష్ నిమజ్జనం ర్యాలీలో డీజేలు ఏర్పాటు చేస్తే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి సీఐ కోరారు.





# కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలలో నియతృత్వ పరిపాలన

**- కాంగ్రెస్ పార్టీ మాజి ఎంపి పొన్నం ప్రభాకర్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో నియతృత్వ పరిపాలన కోనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ మాజి ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం అంబేద్కర్ చౌరస్తాలో భారత్ జోడో యాత్రకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సంఘీభావ పాదయాత్రను జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజి ఎంపి ప్రొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో నియతృత్వం ప్రజాస్వామ్యాని అవహాస్యం చేస్తుందని అన్నారు.రాహుల్ పాదయాత్ర యొక్క ఉద్దేశ్యం తెలిపుటకు 15 కిలో మిటర్ల పాదయాత్రలో తెలియాజేయడం జరుగుతుందని అన్నారు.నాడు నేడు దేశానికి ముందు అడుగు అని అన్నారు.భారత్ జోడో యాత్ర కన్యకుమారి నుండి జమ్ము కశ్మీర్ వరకు పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ సెల్ అద్యక్షుడు




అకునూరి బాల్‌రాజ్,సూర దేవరాజ్,కూస రవీందర్,శ్రీనాథ్,మహిళ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత తదితరులు పాల్గొన్నారు.

# ముంజ హరీష్ కుటుంబానికి రూ.15లక్షల ఎక్స్‌గ్రేషియా, భార్యకు ఉద్యోగం

**- ఆర్ఎఫ్‌సిఎల్ అఖిల పక్ష కమిటీ వెల్లడి - ఆత్మహత్యలు పరిష్కార మార్గం కాదన్న ఎమ్మెల్యే**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితుడు ముంజ హరీష్ కుటుంబానికి 15లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, ఆయన భార్యకు కాంట్రాక్టు కార్మికురాలిగా ఉద్యోగం, హరీష్ ఇచ్చిన లంచం 7లక్షల రూపాయలకు అదనంగా మరో 7లక్షలు కలిపి 14లక్షల రూపాయలు చెల్లించడానికి అఖిల పక్ష కమిటీ ఒప్పందం కుదిర్చింది. గురువారం నాడు ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యంతో అఖిల పక్ష కమిటీ సమావేశం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో సహా అఖిల పక్ష నాయకులు కలిసి సుదీర్ఘ చర్చలు జరిపి ఒప్పందాలు చేసినట్లు వివరించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగం కోసం హరీష్ 7లక్షల రూపాయలు లంచంగా చెల్లించాడని, మొదటి దఫా తీసుకున్న దళారీ ఒక లక్ష రూపాయలు, మరో దళారీ మరో లక్ష తీసుకోగా, 5లక్షల రూపాయలు సబ్ కాంట్రాక్టర్ అయిన మోహన్ గౌడ్‌కు చెల్లించినట్లు వారు తెలిపారు. మృతుడు హరీష్‌ను ఆరు నెలల క్రితమే ఉద్యోగం నుంచి తొలగించినందున మనోవేదనకు గురైన హరీష్‌ను ఆర్థిక భారంతో కుంగిపోయి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత 13 రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడటంతో అఖిల పక్షం ఏర్పాటు అయ్యి ఎమ్మెల్యే చొరవతో అఖిల పక్ష కమిటీ నిర్వహించి ఈ చర్చల తతంగాన్ని ప్రారంభించారు. చర్చల ఫలితంగా హరీష్ నుంచి డబ్బులు 7లక్షల రూపాయలు, లక్ష చొప్పన తీసుకున్న వారు రెండు లక్షల చొప్పన, 5లక్షలు తీసుకున్న సబ్ కాంట్రాక్టర్ 5కు మరో 5కలిపి పది లక్షల రూపాయలు మొత్తం 14లక్షలు ఆ కుటుంబానికి చెల్లించాలని, 14లక్షలతోపాటు 15లక్షల ఎక్స్‌గ్రేషియా కలిపి కుటుంబానికి మరో పది రోజుల్లో కుటుంబానికి ఇవ్వనున్నట్లు అఖిల పక్ష కమిటీ నాయకులు తెలిపారు. ఆర్ఎఫ్‌సిఎల్ వివాదంలో ఇప్పటి వరకు 70 నుంచి 80 మంది దళారులను గుర్తించామని, తమకు 270 మంది బాధితులున్నట్లు గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో అఖిల పక్ష కమిటీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత కాశిపేట లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడి కుమారస్వామి, సిపిఎం నాయకుడు వై.యాకయ్య, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె.రాజన్న, ఈ.నరేష్, టిఆర్ఎస్ న్యాయసలహాదారు, సీనియర్ అడ్వకేట్ గంట నారాయణ పాల్గొని చర్చ అంశాలను వివరించారు. 270 మంది బాధితుల సమస్య పరిష్కారం కావలంటే 80 మంది దళారులు, ముంజ హరీష్ ఆత్మహత్యకు కేసులో నిందితులుగా జైల్లో ఉన్న మోహన్ గౌడ్, కుంటి రాజు, మరో ఇద్దరు బయటకు రావాలని, వారు వచ్చాక చర్చించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.



# నాణ్యమైన విద్యానుభవాలతోనే మెరుగైన పౌరులు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** సంఘర్షణ సహకార పరిష్కారాన్ని చెప్పే నాణ్యమైన విద్యా అనుభవాల ద్వారా విద్యార్థులు మెరుగైన ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్‌లోని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో మన్ (మోడల్ యునైటెడ్ నేషన్స్) కాన్ఫరెన్స్‌ను 8, 9 తరగతుల విద్యార్థులతో నిర్వహించారు. ఐక్యరాజ్య సమితి , సమకాలనీ అంతర్జాతీయ సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు ఐక్యరాజ్యసమితి విద్యాసంబంధమైన అనుకరణ, వివిధ దేశాల నుంచి ప్రతినిధులుగా పాత్రలను పోషించారు. వారి కేటాయించిన దేశం యొక్క విధానాలు, దృక్పదాలతో ప్రపంచ సమస్యలపై చర్చ నిర్వహిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి అధ్యక్షత వహించిన సమావేశంలో ఏజీఎం చైతన్య రావు, సాఫ్ట్ స్కిల్స్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు లక్ష్పతి, ఇమ్రాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భగవతి పాఠశాలలో ఓనం సంబరాలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కేరళలో ప్రసిద్ధమైన పండగ ఓనం ను పురస్కరించుకుని నగరంలోని భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు కేరళ సాంప్రదాయ దుస్తులతో చూపరులను ఆకట్టుకున్నారు. పూల పండుగ అయిన ఓనం సంధర్భంగా విభిన్నమైన పూవులతో అలంకరించి దీప ప్రజ్వలన గావించారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మిలు కేరళ ఉపాధ్యాయులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విధ్యార్థులకు భారతీయ సంస్కృతులు, ఆచారాలు తెలియజేయాలని కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జీ పనులు వెంటనే ప్రారంభించాలి

**- కేంద్రం నిధులిచ్చినా రాష్ట్రం నిర్లక్ష్యం - రైల్వే ఏఓకు బిజెపి వినతి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి కునారం మార్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జీ పనులు వెంటనే ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ బిజెపి నాయకులు రామగుండం జోన్ రైల్వే అధికారికి గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కార్యదర్శి నూనేటి వెంకటేష్ మాట్లాడుతూ... జాతీయ లైను కావడం వల్ల గేట్ వేసి ప్రతీ సారి అరగంట నుంచి గంట వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ మార్గంలో నిత్యం వేలాది మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారని, అత్యవసర వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు. విద్యార్థులు, చిరు వ్యాపారులు, రైతులు, వివిధ పనుల కోసం పెద్దపల్లికి రాకపోకలు సాగిస్తుంటారని తెలిపిన ఆయన గేట్ వలన సమయానికి గమ్యస్థానాలకు చేరులేకపోతున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం రూ.వంద కోట్ల నిధులు విడుదల చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం పనులు ప్రారంభించకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇదే విషయమై రైల్వే బోర్డు సభ్యులు క్యాతం వెంకట రమణకు సైతం సమస్యను వివరించినట్లు పేర్కొన్నారు.



# విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించలేని టీఆర్ఎస్ ప్రభుత్వం

## - బీసీ వెల్ఫేర్ మైనార్టీ గురుకుల సాంఘీ సంక్షేమ హాస్టల్‌ను సందర్శించిన బిజెవైఎం నేతలు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** విద్యార్థులకు కనీస సౌకర్యాలు టిఆర్ఎస్ ప్రభుత్వం కల్పించడం లేదని విదా ్యర్థుల చదువేమో కాని ఆరోగ్యంతో ప్రభుత్వం చాలగాటమాడుతుందని బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ తెలిపారు. గురువారం పట్టణంలోని బిసి వేల్ఫేర్ మైనార్టీ గురుకుల సాంఘీక సంక్షేమ హాస్టల్‌లలను బిజెవైఎం నేతలు సందర్శించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం ఇచ్చి నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు కెసిఆర్ పాలనలో రోజురోజుకు దయనీయ పరిస్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఐఐటి నుండి మొదలుకుని పాఠశాల వరకు అటెండర్లలో టిఆర్ఎస్ నేతల ప్రమేయం కారణంగా నాసిరకంగా వస్తువులను హాస్టల్‌లోకి పంపించి వాటి ద్వారా విద్యార్థులను ఆనారోగ్యానికి గురి చేస్తున్నారాని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో కోట్ల రూపాయలు విద్యార్థుల సంక్షేమానికి కేటాయిసు ్తన్నారాని గొప్పలు చెప్పుకునే సర్కార్ ఆచరణలో మాత్రం విద్యార్థులను ఆవేదనకు గురి చేస్తున్నారాన్నారు. గురుకుల పాఠశాలల్లో సరిపడా విద్యార్థులకు ఉపాధ్యాయులు లేక వసతులు లేక కనీసం రోజువారి అవసరాల కోసం నీళ్ళ సౌకర్యం లేక విద్యార్థులు ప్రతిరోజు నరకయాతన అనుభవిసు ్తంటే విద్యాశాఖమంత్రి, సంబంధితాధికారులు ఏం చేస్తున్నారాని ప్రశి ్నంచారు..? వెంటనే ఈ జిల్లాలు కూడా ఆధికారులు ప్రతి పాఠశాలలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో బిజెవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గొవనవేని రమేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు కుడుకుల రఘు, కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



**వివరణ : బిసి హాస్టల్ :** బిసి సంక్షేమ హాస్టల్‌ని ఈ రోజు సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా హాస్టల్‌లో వార్డెన్‌ను, ప్రిన్సిపాల్‌లను విద్యార్థుల సమక్షంలో హాస్టల్‌లో అందించే భోజనం, అల్పహారం, మొదలైన వాటి వివరాలను తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థుల సమస్యలను అడగడం జరిగింది. గత వారం క్రితం ఆహారంలో నాణ్యత లోపం ఉండేదని ఇప్పుడు బాగుంటుందని విద్యార్థులు తెలిపారు. అయితే హాస్టల్ ప్రాంగణంలో ఇటీవల కోతుల బెడద ఎక్కువైందని విద్యార్థులు భయందోళనకు గురవుతున్నారాని తెలిపారు. అలాగే విద్యార్థులు హాస్టల్‌లో ఆట స్థలం లేక ఇబ్బందిగా ఉందని తెలిపారు.

**మైనార్టీ హాస్టల్ :** మైనార్టి హాస్టల్‌ను ఈరోజు సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా హస్టల్‌లోని వార్డెన్‌ను, ప్రిన్సిపాల్‌లను విద్యార్థుల సమక్షంలో హాస్టల్‌లో అందించే భోజనం, అల్పహారం, మొదలైన వాటి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఆహారంలో నాణ్యత లోపం ఉందని నీటి సమస్య ఉందని విద్యార్థులు తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాకు విడిసి సభ్యుల అనుమతి

## - రూ.80వేల చొప్పున చెల్లించిన ఐదుగురు వ్యక్తులు
## - బైండోవర్ చేసిన తీరు మారని విడిసి సభ్యులు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తూ గ్రామంలో సామాన్య ప్రజలకు ఉపాధిని దూరం చేస్తున్న గ్రామ విడిసి సభ్యుల ఆగడాలు రోజు రోజుకు మితిమిరుతున్నాయి. మేము చెప్పించే వేదం చేసేదే చట్టం అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్న చట్టాలు వారిని ఏం చేయలేక పోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు గత కొన్ని రోజుల క్రితం బెల్లు షాపులు, చికెన్, కూల్ డ్రింక్స్ వంటి వాటికి బహిరంగంగా వేలం పాటలు నిర్వహిస్తున్నారు. వేలం పాటలు నిర్వహించిన విషయం 'వార్త' దినపత్రికలో ప్రచురితం కాగా, గ్రామంలో విడిసి సభ్యులు 22మంది ఉండగా, 11మందిని మాత్రమే చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారానే ఉద్దేశ్యంతో సుమారు మూడు నెలల క్రితం తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి రూ.50వేల పూచికత్తుతో బైండోవర్ చేశారు. ఇక్కడిదాకా బాగానే ఉన్నా బైండోవర్ అయినా అదే విడిసి సభ్యులు మూడు నెలలు గడువక ముందే, అక్రమ ఇసుక రవాణా చేసుకోవడానికి అనుమతులు ఇస్తూ, ఐదుగురు సభ్యుల వద్ద రూ.80వేల చొప్పున వసూలు చేసినట్లు సమాచారం. ఇంత బహిరంగంగా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్న విడిసి సభ్యులపై ఏమేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి. గతంలో నిర్వహించిన వేలం పాటలు తెలియక నిర్వహించామని ఇకముందు ఎలాంటి చట్ట వ్యతిరేకమైన వేలం పాటలు నిర్వహించమని విడిసి సభ్యులు తహసీల్దార్ ముందు బైండోవర్ అయ్యారు. కాగా ఇదే విడిసి సభ్యులు తిరిగి ఐదుగురు వ్యక్తుల నుండి గుట్టు చప్పుడు కాకుండా రూ.80వేల చొప్పున వసూలు చేసి అనాధికార అనుమతులు ఇచ్చారు. కాగా ప్రస్తుతం గ్రామాభివృద్ధి కమిటికి రూ.80వేల చొప్పున చెల్లించిన ఐదుగురు మాత్రమే గ్రామంలో ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం. వేలం పాటలు నిర్వహిస్తే చట్టపరంగా జరిమానాలు చెల్లించడంతో పాటు శిక్షలు అనుభవించాల్సి వస్తుందని గ్రామాభివృద్ధి కమిటిలు గుట్ట చప్పుడు కాకుండా ఒక్కొక్కరి నుండి రూ.80వేలు చేశారు. విడిసికి పైకం చెల్లించిన వారు తప్ప ఎవరు గ్రామంలో ఇసుక తవ్వకాలు, అమ్మకాలు జరపరాదు అని విడిసికి హుకుం జారీ చేసినట్లు సమాచారం. కారణం ఏమిటనేది జగమెరిగిన సత్యం, ఫిర్యాదు లేదని సాకుతో సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించడం వెనుక అంతర్యం ఏమిటనేది అయ్యగారులకే ఎరుక, ఏది ఏమైనా ఫిర్యాదు వస్తేనే తప్ప, పత్రికల్లో ప్రచురితం అయితేనే తప్ప చర్యలు తీసుకొని అధికారులు ఉన్నంత వరకు విడిసిల ఆగడాలకు అంతే ఉండదు.



### చట్ట వ్యతిరేక పనులకు చర్యలు తప్పవు : ఎస్సై ఉమాసాగర్

విడిసిల పేరుతో చట్టవ్యతిరేక పనులు చేసే ్త ఊరుకునేది లేదని గతంలో ఎర్దండి గ్రామం విడిసి సభ్యులు బెల్ట్ షాపులకు వేలం పాట నిర్వహిస్తే గ్రామానికి చెందిన 11మందిని బైండోవర్ చేస్తామని తిరిగి అనాధికార చట్టవ్యతిరేకమైన పనులకు గ్రామాభివృద్ధి కమిటి పేరుతో పైసలు వసూలు చేస్తే బైండోవర్ అయినా 11మందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు మిగిలిన వారిని బైండోవర్ చేస్తామన్నారు.



### బైండోవర్ అయినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు : తహసీల్దార్ మహేశ్వర్

గ్రామాభివృద్ధి కమిటిల పేరుతో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించి మొదటి తప్పుగా బైండోవర్ అయి, ఉండి తిరిగి అదే తప్పు చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# దాము కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కీ.శే.తుమ్మల వెంకటరమణారెడ్డి (దాము) సతీమణి మమతారెడ్డి ఇటీవల



అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కీ.శే దాము-మమతారెడ్డి కుటుంబ సభ్యులు తుమ్మల చిన్నమ్మ, కూతురు పూజరెడ్డి, కొడుకు సుదీప్‌రెడ్డిలను పరామర్శించారు. దాముతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, మున్సిపల్ కో ఆప్షన్ గంగాధర్, పిన్నంశెట్టి గంగాధర్, కొండ్లెపు శ్రీనివాస్, కెఆర్ గణేష్, నిర్మల్ శ్రీను, బండారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సిఎం కెసిఆర్: ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** వయసు పైబడిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, బిడీ కార్మికులు, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ పెన్షన్లు అందించి అండగా నిలుస్తున్నారాని జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. గురువారం మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని కెఎన్ఆర్ గార్డెన్స్‌లో గురువారం ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎంపిపి మారు సాయిరెడ్డితో కలిసి లబ్దిదారులకు మండలంలోని గ్రామాలలో వచ్చిన నూతన పెన్షన్ మంజూరు కార్డులతో పాటు కళ్యాణలక్ష్మి, సిఎం సహాయనిధి చెక్కులు, కుల సంఘాల అభివృద్ధి, రోడ్డు నిర్మాణానికి ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, లబ్దిదారులతో కలిసి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెట్‌పల్లి పరిధిలో వివిధ కేటగిరిల కింద ప్రతి నెల రూ.250కోట్ల లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఇప్పటి వరకు రాష్ట్రంలో నే అత్యదికంగా కోరుట్ల నియోజకవర్గంలోనే రూ.10కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్ర సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే అ గ్రస్థానంలో ఉండగా పేదలకు ఇస్తున్న ఉచిత పథకాలపై కేంద్ర ప్రభుత్వం కూత్రపూరితంగా చర్చ మొదలు అపాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, రూరల్ ఆర్ఐ సంధ్యారాణి, ఎస్సై సదాకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు, పాల్గొన్నారు.

# భూవివాదంపై కేసు నమోదు

**పాలకుర్తి, ప్రభాతవార్త:** పాలకుర్తి మండలం కన్నాల గ్రామ శివారులో సర్వే నెంబర్ 493లో పోడుచేసుకున్న భూ వివాదంపై బసంతనగర్ ఎస్ఐ కేసు నమోదు చేశారు. గత 20 సంవత్సరాల నుంచి కన్నాలకు చెందిన బొడ్డుపల్లి రాయమల్లు సాగు చేసుకుంటున్నాడు. ఇందులో భాగంగానే గురువారం తన భూమిని చదును చేస్తుండగా జిడి నగర్‌కు చెందిన గండికోట వెంకటేష్, అతని భార్య శంకరమ్మ, గండికోట బెబ్బులి, భూయాజమాని రాజమల్లును చంపుతామని అడ్డుతిరగడంతో రా యమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అర్కుటి మహేందర్ తెలిపారు.

# కమాన్‌పూర్‌కు చేరుకున్న స్వరాజ్య పాదయాత్ర

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** తెలంగాణలో బిసి, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్య స్థాపన ధ్యేయంగా కొనసాగుతున్న 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర బుధవారం రాత్రి పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా డిఎస్‌పి (దళిత శక్తి ప్రోగ్రాం) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ స్థానిక అంబేద్కర్ చౌక్‌లో డిఎస్‌పి జెండా దిమ్మె స్వరాజ్య పాదయాత్ర శిలాఫలాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 10శాతం లేని అగ్రవర్ణాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని, 90శాతం ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీలు అధికారంలోకి రావాలని, అందుకోసమే స్వరాజ్య పాదయాత్రను చేపట్టినట్లుగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం బలి పీఠం ఎక్కిందని, బిసి, ఎస్సీ, ఎస్టీలైతే అధికారం పొందింది అగ్రకులాలైన రెడ్డి, వెలమలని ఆరోపించారు. కార్యకక్రమంలో డిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మణ్, శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు గణేష్ కుమార్, సర్పంచ్ నీలం సరిత, రామచంద్రన్ గౌడ్, గాండ్ల మోహన్, శంకర్, కుమార్, ఎంపిటిసి వెంకటేష్ తదితరులున్నారు.



# అభివృద్ధిని చూడలేక.. మిగితా రాష్ట్రాల్లో అమలు చేయలేక..

**● ఉచిత పథకాలు తీసేస్తామంటున్న కేంద్రం ● మండిపడ్డ ఎమ్మెల్యే జోగురామన్న**

జైనథ్, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక మిగితా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పథకాలు అమలు చేయలేక ఇక్కడి పథకాలని కేంద్రం తీసేయ్యాలనే కుట్ర చేస్తుందని ఎమ్మెల్యే జోగురామన్న మండిపడ్డారు. గురువారం జైనథన మండలంలోని పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మొదట గూడ గ్రామంలో ఏర్పాటు చేసిన సవారీ బంగ్లా భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు డప్పుచప్పుళ్ల మధ్య ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని యువత గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సమావేశంలో పాల్గొనగా ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. ముందుగా గ్రామస్తులతో కలిసి



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

15లక్షలతో నిర్మించునున్న సవారి బంగ్లా భవనానికి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, నాయకులు అబద్దపు ప్రచారాలతో పబ్బం గడుపుతున్నారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రైతులు, పేద మధ్యతరగతి ప్రజలు ఇంటి ఆడపడుచులు సంతోషంగా ఉన్నారని, వారికి ఎలాంటి కష్టం వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించే ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్దన్, తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సర్పంచ్ ప్రభాకర్, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తం, రైతు బంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ రమా రమేశ్, టీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌యాదవ్, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త



మాట్లాడుతున్న ఎస్పీ

## కళాశాలను సందర్శించిన ఎస్పీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త

స్వచ్ఛ గురుకుల వారోత్సవాలను ఈనెల 11 వరకు నిర్వహిస్తునందున గురువారం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలను గురువారం జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి సందర్శించారు. కిచెన్, డైనింగ్ ఏరియాను పరిశీలించారు. విద్యార్థుల రోజువారి భోజన వివరాలను కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. తర్వాత స్వచ్ఛ గురుకుల సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. రవి, సిబ్బంది సందీప్, బొజ్జు, శ్రీమాన్, మజీద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే ఏదైనా సాధిస్తాం

**- బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

విద్యతోనే ఏదైనా సాధిస్తామని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి అన్నారు. తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కాడే స్వామి నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రైమ్ బ్రాంచ్ సీఐ కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాడే స్వామి లాంటి వారు ఇంకా ముందుకు వచ్చి పేద విద్యార్థులకు సహాయం చేయాలని కోరారు. కాడే స్వామి మాట్లాడుతూ మన అసలైన పేదరికం విద్య లేక పోవడం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆనంద్, సీఐ కృష్ణమూర్తి, బ్యాంక్ ఆప్ మహారాష్ట్ర మేనేజర్ ఎకాంత్, ప్రధానోపాధ్యాయుడు సంతోష్, జ్యోతి, పాఠశాల చైర్మన్ సంజయ్, తలమడుగు ఎస్ఎంఎస్ చైర్మన్ నేతుల గంగన్న, ఉపాధ్యాయులు బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెత్తను తొలగించండి మహాప్రభో..

ఆదిలాబాద్, ప్రభాతవార్త



***తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామ పంచాయతీలోని గోక దేవారెడ్డి, కదిరి ఆశన్న ఇంటి వద్ద ఉన్నటువంటి బావిలో చెత్తాచెదారం పేరుకుపోయింది. బావిలో గల నీటితో ప్రజలకు డెంగ్యూ, మలేరియా, ఇతర వైరల్ జ్వరాలు. ఇతర అనారోగ్యాలకు ప్రజలు గురయ్యే విధంగా ఉంది. ఈ సమస్యను గ్రామస్థాయి అధికారులకు, సెక్రటరీకి గత సంవత్సరం నుంచి తెలియజేసినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బావిని శుభ్రపర్చి, గ్రామస్తులు రోగాల బారిన పడకుండా చూడాలని కోరుతున్నారు.***



## నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో వినాయక ఉత్సవాలు హైదరాబాద్ తర్వాత అంతటి వైభవం ఆదిలాబాద్‌లోనే. ఈ ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై ఎమ్మెల్యే జోగురామన్న ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే జైనథ్ మండలంలోని పెన్‌గంగానది ప్రాంతం వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లు పర్యవేక్షించారు. డీఎస్పీ ఉమేందర్‌తో పాటు స్థానిక ఎమ్మార్వో, స్థానిక మండల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులతో కలిసి గురువారం పెన్‌గంగా నది వద్ద పర్యటించారు. నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు స్థానిక సిబ్బందితో మాట్లాడి అక్కడ జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లపై తీరా శారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిమజ్జన కార్యక్రమంల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని కొనసాగించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. హైదరాబాద్ తర్వాత ఆదిలాబాద్‌లోనే పెద్ద ఎత్తున నిమజ్జనోత్సవం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉమేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మరిశెట్టి గోవర్ధన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, జైనథ్ సీఐ కోల నరేష్, ఎస్సై బిట్ల పెర్సిస్, మున్సిపల్ ఉద్యోగులు వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రులు ఘనంగా ముగిశాయి. ఆయా గణేష్ మండపాల నిర్వాహకులు చివరి రోజు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న గణేష్‌లను గురువారం డిజే, బ్యాండ్ మేళాల మధ్య నిమజ్జనం చేశారు. అంతకు ముందు మండల కేంద్రంలో బోయవాడలో లడ్డూ వేలం నిర్వహించారు. ఈ లడ్డూను జింక దయాకర్ దక్కించుకున్నారు.



లడ్డూతో దయాకర్



బలరాం జాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## విఘ్నాలను తొలగించ ఆది దేవుడు..

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కుమారి గ్రామంలోని వివేకానంద యూత్ సభ్యులు వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈసందర్భంగా బలరాం జాదవ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను దేశమంతా ఘనంగా నిర్వహిస్తున్నారని, విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు నవరాత్రుల్లో పూజలందుకుంటున్నాడని అన్నారు. ఈపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. గణనాథుని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు యూత్ సభ్యులను అభినందనలు తెలిపారు.

## పెస్‌క్లబ్ అధ్యక్షుడు కొప్పుల ప్రమోద్‌కు సన్మానం

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని వడూర్ గ్రామంలోని పెద్ద హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గురువారం గ్రామస్తుల ఆధ్వర్యంలో నేరడిగొండ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొప్పుల ప్రమోద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పత్రిక రంగంలో మరింత సేవలు అందిస్తూ అందరి మన్ననల పొందాలన్నారు. అలాగే భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ నాయకులు ఆడే గజేందర్, స్థానిక ఎంపీటీసీ పండరీ, గ్రామస్తులు ఉప్పు పోశెట్టి, చంద్రశేఖర్, రాములు, శంకర్, రమణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు

*** నృత్యాలతో ఆకట్టుకున్న యువకులు * బందోబస్తు పర్యవేక్షించిన సీఐ వినోద్‌రెడ్డి**





నృత్యాలు చేస్తున్న యువకులు, గణనాథుల ఊరేగింపు

ముథోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముథోల్‌లో గణేష్ నిమజ్జనోత్సవాలు బుధవారం రాత్రి ప్రశాంతంగా జరిగాయి. వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విగ్నేశ్వరులకు ఉదయం, సాయంత్రం వేళల్లో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరించిన వాహనాలపై విగ్నేశ్వరుడిని ప్రతిష్ఠించి గ్రామంలోని గాంధీ చౌక్, మజీద్ చౌక్, తహసీల్‌రోడ్, బ్రాహ్మణ గల్లీ, పాత బస్టాండ్ మీదుగా భాజా భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. నిమజ్జన ఉత్సవాల్లో సౌండ్ సిస్టం, బ్యాండ్ల ముందు స్థానిక ప్రజా ప్రతినిధులు, యువకులు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక చురువుల్లో, బాసరలోని గోదావరిలో వినాయకున్ని నిమజ్జనం చేశారు. మహిళలు మంగళహారతులతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వీడ్కోలు తెలిపారు. విగ్నేశ్వర మళ్లీ రావయ్యా అని వేడుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండా సీఐలు వినోద్‌రెడ్డి, అజయ్‌బాబు, ఎస్ఐలు తిరుపతి, అశోక్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. బందోబస్తులో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్ల వద్ద భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి కల్పించారు. అదే విధంగా చెరువు వద్ద గజ ఈతగాలను అందుబాటులో ఉంచారు. గ్రామంలో ఎక్కడ చూసిన పండుగ వాతావరణం కనిపించింది.



## ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ధర్నాలు మరితం ఉదృతం చేస్తాం

### – వీఆర్ఏ జేఏసి అధ్యక్షుడు షేక్ జమాల్

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండలంలోని తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏల జేఏసి పిలుపు మేరకు గురువారం రోజు మండల కేంద్రంలో వీఆర్ఏ జేఏసి అధ్యక్షుడు షేక్ జమాల్ పర్యటించి వారికి మనోధైర్యాన్ని నింపుతూ సంఘీభావం తెలుపుతూ వారికి మద్దతుగా నిలుస్తున్నారు. వీఆర్ఏ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జమాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అర్హులైన వారందరికి పదోన్నతులు కల్పించాలని అతి త్వరలో మనం పే స్కేల్ సాధించుకుందామని లేని యెడల ఈ ధర్నాను మరింత ఉదృతంగా పెంచుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేసి అధ్యక్షుడు షేక్ జమాల్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు భోజన మరియు ప్రవీణ్ లక్ష్మణచందా, మామడ, సారంగాపూర్, దిలావర్‌పూర్, అధ్యక్షుడు, వీఆర్ఏల సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక అడుగులు శాంతికి నిలయాలు

### - ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త



ఆధ్యాత్మిక అడుగులు శాంతికి నిలయాలు అని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పలు చోట్ల నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొని డీఎస్పీ ఉమేందర్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట జైనథ్ మండలంలోని గిమ్మలోని రేణుక మాత ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం చాందా గ్రామంలోని అయ్యప్ప ఆలయంలో ఏర్పాటు చేసిన ఓనం కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఆలయ భక్తులతో కలిసి వరుసలో అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జైనథ్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆసిఫాబాద్, ప్రభాతవార్త



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కేజీబివి, సాంఘీక సంక్షేమ బాలుర, గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మీకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వంట గది, సరుకుల నిర్వ గదులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను పరిశీలించారు. అనంతరం స్వచ్ఛగురుకుల్ పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డీఎంఅండ్‌హెచ్ఓ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, ఆయా పాఠశాల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణలో సంక్షేమ స్వర్ణయుగం

### - ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి వర్గానికి తెలంగాణ ప్రభుత్వం ఆసరగా దేశంలోనే మొదటిగా నిలుస్తోందని ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ అన్నారు.ఇంద్రవెల్లి మండల పరిధిలో నూతనంగా మంజూరైన 700 ఆసరా పింఛన్ల గుర్తింపు కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంద్రవెల్లి మండలంలో పాత్తం పింఛన్లు 2308 ఉండేవని, కొత్తగా మంజూరైన 700 పింఛన్లతో కలిపి మండలంలో 3008 మంది లబ్దిదారులకు ఆసరా పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే ఇన్ని సంక్షేమ పథకాలు వచ్చాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రజానిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త





## నూతన పెన్షన్ కార్డుల పంపిణీ

ముథోల్,ప్రభాతవార్త

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ప్రజా ప్రతినిధులు అన్నారు. గురువారం ముథోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామ క్లస్టర్ పరిధిలోని కారేగామ్, చింతకుంటా, వడ్తాల్, ఎడ్బీడ్ తాండ గ్రామాల్లో మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను ఎంపిపి అయేషా అఫ్రోజ్‌ఖాన్, మాజి పిఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి రవీందర్‌రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్ష/డు రామ్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

పెంబి,ప్రభాతవార్త



పెంబి మండల కేంద్రంలోని గంగపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం గణేష్ నిమజ్జనం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రంజిత్, నరేష్, శ్రీకాంత్, భూమేష్, రాజు, కాలనీవాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన బాబాపూర్ విద్యార్థిని

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన అబ్దుల్ రుమాన 2021-2022 విద్యా సంవత్సరంలో జడ్పీఎస్ఎస్ బాబాపూర్ నుండి ట్రిపుల్ ఐటీ బాసరకు విద్యార్థి ఎంపికైంది. అదే విధంగా ఈ పాఠశాల గత నాలుగు సంవత్సరాల నుండి 10వ తరగతి పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా బాబాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీవిద్య విద్యార్థినిని సన్మానించి అదేవిధంగా ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదవాలని విద్యార్థులకు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీవిద్య, ఎస్ఎంసి చైర్మన్ బోట్టు రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు ధర్మేంద్ర, ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



# ఒప్పంద పద్ధతిన పోస్టులు భర్తీ చేయుటకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**డా॥ జి. సుబ్బారాయుడు**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆమోదం మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని హెచ్.డబ్ల్యు.సి లలో 37 ఎం.ఎల్.హెచ్.పి.ఎన్ పోస్టులు భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థులైన అభ్యర్థుల మేరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశఖ అధికారి డా॥ జి. సుబ్బారాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత నోటిఫికేషన్, ధరఖాస్తు ఫారములు ఆన్‌లైన్లో అందుబాటులో ఉన్నాయని, ఈనెల 9వ తేదీ నుండి 17వ తేదీ సాయంత్రం 5 గం॥ల లోగా పనివేళల యందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ధరఖాస్తు రుసుము 500 రూపాయలు ఏదేని జాతీయ బ్యాంకు నందు డి.డి. రూపంలో చెల్లించాలని, షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులకు ధరఖాస్తు రుసుము మినహాయింపు ఉంటుందని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నియామక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా గణేషునికి పూజలు

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జన్మభూమి నగర్‌లోని సృష్టి అపార్ట్‌మెంట్ నందు విశ్వగణేష్ మండలిలో వినాయక నవరాత్రులలో భాగంగా ప్రతిరోజు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు రకరకాల అంశాలు నిర్వహిస్తూ మంగళవారం 108 రకాల ప్రసాదాలు తయారు చేసి వినాయకుడికి భక్తి శ్రద్ధలతో సమర్పించుకొన్నారు. తరువాత అందరూ హనుమాన్ చాలీసా పారాయణము, విష్ణుసహస్రనామ పారాయణం భక్తి గీతాలు పాడుతూ పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమినగర్ భక్త మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## గణపతి నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి

**- ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త



గణపతి నిమజ్జన కార్యక్రమానికి జిల్లా పోలీసు వ్యవస్థ పూర్తిగా అప్రమత్తమై బందోబస్తు ఏర్పాట్లను సిద్ధం చేసిందని జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరంలో జిల్లా పోలీసు అధికారులతో గణపతి నిమజ్జన బందోబస్తుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా ఆదిలాబాద్ పట్టణలో గణపతి నిమజ్జనంలో భాగమైన ప్రధానమైన కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణంలో ఇప్పటికే మూడు క్లస్టర్ రూట్లు, తొమ్మిది సెక్టార్లలతో ఆదిలాబాద్ వన్‌టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ల పరిధిలో అన్ని గణపతి మండపాలు వీటి పరిధిలో వచ్చేలా బందోబస్తు ఏర్పాట్లన పూర్తి చేసినట్టు , అదేవిధంగా నాలుగు పుడ్ పెట్రోలింగ్ పార్టీలు, స్పెషల్ పార్టీ పోలీసులు, పట్టణంలో శోభయాత్ర సమయంలో నాలుగు స్పెషల్ టీంలతో బందోబస్తు పూర్తయినట్లు తెలిపారు. వినాయక మండల కమిటీ సభ్యులు ప్రశాంతంగా, శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ వందతులను, పుకార్లను నమ్మవద్దని, సంయమనంతో పోలీసులను సంప్రదించి సహకరించాలని కోరారు. మద్యం మత్తులో శోభాయాత్రలో పాల్గొనవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్ శ్రీనివాస్, డీఎస్పీ వి ఉమేందర్, సీఐలు పి సురేందర్, కె. శ్రీధర్, కె.నరేష్‌కుమార్, కె.మల్లేష్, గుణవంత్‌రావు, కృష్ణమూర్తి, చంద్రమౌళి, పోలీసులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకేంద్రాన్ని సందర్శించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల బీఎస్సి విద్యార్థులు భౌతిక శాస్త్ర, గణిత విభాగాల ఆధ్వర్యంలో తమ క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం స్థానిక కాగజ్‌నగర్ పట్టణంలోని 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని సందర్శించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు విద్యుత్ ఎలా ఉత్పత్తి అవుతుంది, విద్యుత్ సరఫరా ఎలా అవుతుందనే అంశాలను అధికారులు విద్యార్థులకు వివరించారు. విద్యుత్ కేంద్రంలో ఉండే ముఖ్యమైన పరికరాలు పవర్ ట్రాన్స్ ఫార్మర్ సర్క్యూట్ బ్రేకర్స్, ఓల్టేజి ట్రాన్స్‌ఫార్మర్ గురించి భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు రోజ్‌మేరి విద్యార్థులకు వివరించారు. ఈ పర్యటనలో గణితశాస్త్ర అధ్యాపకుడు రాజేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కల్గకుండా చూడాలి

**- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని పెద్దవాగు సమీపంలో శుక్రవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని చూడాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం నిమజ్జన స్థాలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా అధికారులు పగడ్బందీగా ఏర్పాటు చేయాలని ,భక్తుల సౌకర్యార్థం తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, లైటింగ్ వంటి తదితర సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా నిమజ్జనంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరిగేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, పట్టణ సీఐ రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గిరీష్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, టీఆర్ఎస్ నాయకులు వివి ప్రసాద్, వనమాల రాము, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రగతి ప్రామాణికంగా ఉత్తమ గ్రామ పంచాయతీల ఎంపిక

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీ అవార్డుల నియమ నిబంధనల అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ చాహత్ బాచ్‌పాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 73 రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయతీల పరిధిలో అమలు జరిగే పథకాలు, మౌళిక వసతుల కల్పనపై రేటింగ్ ప్రకారం ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, గ్రామ పంచాయతీలో అమలయ్యే అన్నిశాఖలకు సంబంధించిన అభివృద్ధి , సంక్షేమ పథకాల అమలును పరిశీలించి రేటింగ్ నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఉపాధిహామి పథకం, మిషన్ భగీరథ, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అందించబడుతున్న సేవలు అన్నింటిపై గ్రామ పంచాయతీల పరిధిలో పరిశీలించి రేటింగ్ ప్రకారం ప్రతీపాదనలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, విద్య, పంచాయతీ, సంక్షేమశాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎంపీఓలు, జాతీయ ఉపాధిహామీ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**మంచిర్యాల వార్త**

## ప్రభుత్వ ఆసుపత్రి అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశం

మంచిర్యాల, ప్రభాతవార్త

గురువారం రోజున స్థానిక ఆసుపత్రిలో యూనియన్ అధ్యక్షులు చిప్పకుర్తి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ద్వారా పనులు చేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, యూనిఫాం ఐడి కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 2 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం భవిష్యత్తులో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అవుట్ సోర్సింగ్ వర్కర్స్ నరేష్, షీలా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## గణనాధుని పూజిస్తే అన్నింటా విజయం

మంచిర్యాల, ప్రభాతవార్త

సకల విఘ్నాలను తొలగించే గణనాథుని చరిత రమనీయమని, గణనాథుని పూజిస్తే అన్నింటా విజయమే సాధిస్తారని మంచిర్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గాజు ముఖేష్ గౌడ్, మందమర్రి ఏరియా జీఎం చింత శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చున్నంబట్టి వాడలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన చేసిన 16 అడుగుల వినాయకునికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సకల విఘ్నాలు తొలగించే వినాయకుని సేవలో పాల్గొనడం అదృష్టదాయకమన్నారు. తెలుగువారి పండుగలలో అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలు నడుమ జరుపుకునే విశిష్ట పండుగ వినాయక చవితన్నారు. నియమనిబంధనలు, నిష్టా ఉపవాస దీక్షలతో మనసారా నమ్ముకుని పూజిస్తే భక్తుల కోరికలు తీర్చే దైవమే వినాయకుడన్నారు. అంజనీపుత్ర ఎస్టేట్స్ నిర్వహిస్తున్న నిత్యాన్నదానం, సేవా కార్యక్రమాలు అబినందనీయమన్నారు. ప్రజా శ్రేయస్సుకై వారు తలపెట్టిన ప్రతీకార్యం విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుర్రాల శ్రీధర్, డైరెక్టర్ పిల్లి రవి, గంగుల సంతోష్, సూరినేని కిషన్, గుర్రాల సురేష్, దొమ్మటి తిరుపతి, కాసర్ల రాజు, కాసర్ల సదానందం, పూసాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బి.సి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి

అధికారి బి. వినోద్‌కుమార్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు లాంగ్‌టర్మ్ ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ లాంగ్‌టర్మ్ ఉచిత శిక్షణ కోసం ఈ నెల 8 నుండి 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఈ నెల 25వ తేదీన ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి ఎంపికైన వారికి ఈ నెల 29వ తేదీన ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని మే 20వ తేదీ వరకు శిక్షణ ముగుస్తుందని, ఈ శిక్షణ హైదరాబాద్‌లోని ఒయు కేంద్రంలో 200 మందికి, హన్మకొండలో 100 మందికి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## ఆశ్రమ ఉన్నత పాఠశాలలో.. వసతుల కరువు



కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

బెజ్జూర్ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అనేక రకాలైన ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికి నుండి పాఠశాలలో శుద్ధ జలం రావడం లేదని, ఆర్వో ప్లాంట్ ఉన్నప్పటికి అది పనచేయడం లేదని విద్యార్థినులు వాపోతున్నారు. దీంతో వారు పల్లాలు కడగడానికి, తాగడానికి కూడా చేతిపంపు నీటినే వినియోగిస్తున్నారు. ఇక్కడ మిషన్ భగీరథ నీరు కూడా రావడం లేదు. అంతే గాకుండా స్నానం చేయడానికి వేడి నీరు కూడా రావడం లేదని, భోజనం కూడా సరిగా పెట్టడం లేదని పప్పు నీళ్లలాగ ఉంటుందని విద్యార్థులు వాపోయారు. దీంతో చాలా మంది పిల్లలు అన్నాన్ని వృదాగా పడేస్తున్నారు. పాఠశాలలో భోజనం మెనూ పట్టిక కూడా కన్పించడం లేదంటే చెప్పకనే తెలుసు కోవచ్చు ఇక్కడి పరిస్థితి. ఇటి విషయమై ప్రధానోపాధ్యాయుడు పార్థిరాంను వివరణ కోరగా ఆర్వో ప్లాంట్ గత రెండు రోజుల నుండి మాత్రమే పనిచేయడం లేదని, దాన్ని బాగు చేయించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల విద్యార్థులు ఐదుగురు ఆరోగ్య పరిస్థితులు విషమించి మృతిచెందారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం వసతుల ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తున్నప్పటికి ఇక్కడ మాత్రం వసతుల లేని స్పష్టంగా దర్శనమిస్తుంది. కావున ఉన్న తాధికారులు స్పందించి తక్షణమే పాఠశాలలో కావల్సిన కనీస వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పనిచేయని ఆర్వో ప్లాంట్



భోజనం నచ్చక వృధాగా పడేస్తున్న విద్యార్థి



కానరాని భోజనం మెనూ

## స్టేట్ ర్యాంకర్‌ను సన్మానించిన పాల్వాయి హరీష్‌బాబు

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన గణిత లెక్చరర్ జెల్ల యాదగిరి కుమారుడు ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఆమన్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన సందర్బంగా ఆ విద్యార్థిని డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు సన్మానించి అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో మాజీ కౌన్సిలర్ సిందం శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న హరీష్‌బాబు

## గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూర్ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను గురువారం ఐటిడిఏ పీవో వరుణ్‌రెడ్డి ఆకస్మీకంగా సందర్శించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న వైద్య చికిత్స గురించి ఉపాధ్యాయులను, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేసి నివేదికలను సమర్పించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ప్రతీరోజు పర్యవేక్షించాలని, అనారోగ్యంగా న ఉన్న వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని దోమల వల్ల డెంగ్యు,మలేరియా వ్యాపించకుండా ఫాగింగ్, డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని, వసతి గృహ పరిసరాల్లో వర్షపు నీరు నిల్వకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతీ రోజు వంటగది, స్టోర్‌రూం, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావవాలని, లేనిచో ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్, లైబ్రరి, లైఫ్ స్కిల్స్, ఆర్ట్ అండ్ కల్చర్ వంటి తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఆసిఫాబాద్ గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలను సందర్శించి వంట గదిని పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందిచంచాని సూచించారు.



పాఠాలు బోధిస్తున్న పీవో



వంటను పరిశీలిస్తున్న పీవో వరుణ్‌రెడ్డి

## విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

వసతిగృహాల్లో చదువుతూ మృతిచెందిన విద్యార్థులకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఏబీవిపి నాయకులు ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఏబివిపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఏబివిపి రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ వసతి గృహాల్లో కనీస మౌళిక వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫమయ్యారని ఆరోపించారు. అదే విధంగా నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహించారని మరుగుదొడ్లు, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉండకపోవడంతోనే విద్యార్థులు జ్వరాల బారిన పడ్డారని తెలిపారు. మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతీ రోజు అధికారుల పర్యవేక్షణ చేపట్టాలని, ప్రతీ వసతిగృహంలో ఏఎన్ఎంలు వైద్య పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల మరణాలు సంభవించకుండా వసతిగృహాల్లో పర్యవేక్షణ నిరంతరం చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏబివిపి జిల్లా కన్వీనర్ అరుణ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి, నాయకులు కృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

**విద్యార్థుల మరణాలపై వినతుల వెల్లువ..**

గత నెల రోజుల నుండి ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థులు మృతిచెందుతున్న నేపథ్యంలో పలు ప్రజా, విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రాలు అందజేశారు. గురువారం కలెక్టరేట్ వద్ద డీవైఎఫ్ఐ,మహాత్మ జ్యోతిబాపులే బాలిసంఘం, ఎస్సీ,ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి మరణాలపై విచారణ చేపట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతులు అందజేశారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఏబివిపి నాయకులు

# జిల్లాలో గర్భవతుల నమోదు వంద శాతం చేయాలి

- ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలి
- పోషకాహార లోపం తీవ్రత ఎక్కువగా ఉన్నపిల్లలకు చికిత్స అందించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:** జిల్లాలో గర్భవతుల నమోదుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారం రోజుల్లో వందశాతం లక్ష్యం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి జిల్లా కలెక్టర్ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, ఆర్‌బిఎస్‌కె వైద్యుల దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఫ్రంట్ లైన్ వర్కర్స్‌కు కోవిడ్ బూస్టర్ డోస్ ఇవ్వడంలో జిల్లా వెనుకబడి ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సాధ్యమైనంత తొందరగా డోస్‌లు ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాలో జిల్లా సంక్షేమ అధికారుల సహకారంతో పోషకాహార లోపం ఉన్న పిల్లలను ఆర్‌బిఎస్‌కె వైద్యాదికారులు గుర్తించి వారిలో ఎవరికైనా ఆరోగ్యపరమైన సమస్యలుంటే వారిని జిల్లా ఆసుపత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఉంచి అవసరమైన చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఎన్‌క్యూఎఎస్ సర్టిఫికేట్‌కు సంబందించి ఈ నెల 25న రాష్ట్ర అధికారుల బృందం జిల్లాలో తనిఖీలు నిర్వహించనున్నందున కోనరావుపేట, కొదురుపాక, పిఎస్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాదికారులు అందుకు అన్ని విదాలుగా సన్నద్ధంగా ఉంటూ అర్హత పొందేలా కృషి చేయలన్నారు. జిల్లాలో కీటక జనిత వ్యాదులు అదుపులో ఉన న్నప్పటికి రానున్న రోజుల్లో జిల్లాలో డెంగ్యూ కేసులు ప్రబలకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సాధ్యమైనంత ఎక్కువగా ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలని, వేములవాడ ఏరియా ఆసుపత్రిలో సంస్థాగత డెలివరీల సంఖ్య చాల తక్కువగా ఉందని మరింత పెంచి జిల్లా ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గేలా చూడలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్‌మోహన్‌రావు, జిల్లా ఉప వైద్యాదికారి డాక్టర్ రజిత, సిరిసిల్ల, వేమువాడ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీదర్‌రావు, మహేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామ పంచాయతీ 9 కేటగిరిలో జాతీయ పంచాయతీ అవార్డు కోసం పూర్తి సమాచారం అందించాలి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి గ్రామ పంచాయతీ 9 కేటగిరిలలో జాతీయ పంచాయతీ అవార్డు కొరకు దరఖాస్తు చేసుకొనే విధంగా పూర్తి సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి జిల్లా పంచాయతీ అవార్డు కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2030 సంవత్సరం నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు గ్రామ పంచాయతీ స్థాయిలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 9 కేటగిరిల వారీగా గుర్తించడం జరుగున్నదని, ఇందులో భాగంగా 2021-22 సంవత్సరానికి జాతీయ పంచాయతీ అవార్డులకు గాను ఈనెల 10వ తేదీలోగా 9 కేటగిరిలలో పూర్తి సమాచారంతో ఎంపిడిఓలకు అందించాలని తెలిపారు. దరఖాస్తు సందర్భంగా శాఖల వారీగా తీసుకోవాల్సి న చర్యలు, అంశాల వారీగా వివరాలను సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి గ్రామ పంచాయతీ 9 కేటగిరిలో దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిపిఓ చంద్రమౌళి, డిఆర్‌డిఓ వి.శ్రీధర్, జడ్ప్ సిఇఓ ఎం.శ్రీనివాస్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.ప్రమోద్, డిడబ్ల్యూఓ రవూఫ్ ఖాన్, సిపివో రవీందర్, డిఈవో డి.మాధవి, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి.నారాయణ, ఆయుష్ మెడికల్ అధికారి డాక్టర్ జె.శ్రీవాణి, డిసిఎస్ఓ టి.వెంకటేష్, ఎఫ్‌ఆర్ఓ సిహెచ్.నాగయ్య, ఈడి ఎంఎ కవిత, పంచాయతీ డిపిఎం రజాక్ తదితరులున్నారు.

## పోషకాహార లోపమున్న పిల్లలకు వైద్యసహాయాన్ని అందించాలి

- డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలో పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి పరీక్షలను నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్యసహాయాన్ని అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ వైద్యాధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాక, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ తీవ్రమైన పోషకాహార లోపం, మాధ్యమిక పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి వైధ్యాధికారులు పరీక్షలను నిర్వహించి తగిన వైద్య సహాయం అందించాలన్నారు. మొదటి త్రైమాసికంలోనే 100 శాతం గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ నిర్వహించాలని, ప్రతి గర్భిణీకి ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలను అందించాలన్నారు. జిల్లాలో డెంగ్యూ కేసులు పెరగకుండా చర్యలు తీసుకోవాలని, డెంగ్యూవ్యాధి కేసులు వచ్చిన చోట డెంగ్యూ దోమ నివారణ మందులను స్ప్రే చేసి దోమలార్వ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో మంగళ, శుక్ర వారాల్లో విధ్యార్థులను భాగస్వాములను చేసి డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. డిఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, డిఈవో జనార్దన్‌రావు, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ రత్నమాల, డిడబ్ల్యూవో సబిత, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాజగోపాల్‌రావు తదితరులున్నారు.

# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్, పోలీసు యంత్రాంగం





**పెద్దపల్లి, ప్రభాతవార్త:** వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి అన్నారు. పెద్దపల్లిలో మినీ ట్యాంకు బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు)పై గణనాథుల నిమజ్జనం ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ దాసరి మమతారెడ్డి కౌన్సిలర్లతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీసు శాఖ, విద్యుత్‌శాఖ సమన్వయంతో అన్ని పనులను పర్యవేక్షిస్తున్నామని, రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చుడం, చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుందని తెలిపారు. గణపతులను తీసుకువచ్చే సమయంలో ట్రాక్టర్‌లపై పిల్లలను కూర్చోపెట్టి తీసుకురావొద్దని కోరారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఎన్‌టిపిసి ఆద్వర్యంలో బారీ క్రేన్లను ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కమిషనర్ తిరుపతి, మేనేజర్ శివ ప్రసాద్, ఎంఎఈ సతీష్, సానిటరీ ఇన్స్‌పెక్టర్లు సంధ్యారాణి, రామ్మోహన్, వర్క్ ఇన్స్‌పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ట్విట్టర్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ నంబర్ వన్

-ప్రతి వెయ్యి జనాభాకు పాలోవర్ల ప్రాతిపదికన తెలంగాణలో తొలిస్థానం
- నెటిజన్లకు చేరువ కావడంలో కొనసాగుతున్న కలెక్టర్ ట్విట్టర్ ఖాతా




**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:** ట్విట్టర్ ఖాతాలో ఎక్కువ మంది పాలోవర్ స్ కలిగి ఉన్న జాబితాలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారిక ట్టిట్టర్ తెలంగాణలోనే మొదటి స్థానంలో నిలిచింది. సామాజిక మాద్యమ వేదికల ద్వారా ప్రజలకు చేరువ కావడంలో జిల్లా హవా కొనసాగుతోంది. సెప్టెంబర్ 2022 మొదటి వారం చివరలో సేకరించిన గణాంకాల ప్రకారం ట్విట్టర్ ఖాతాలో ఎక్కువ మంది పాలోవర్స్ ( ప్రతి వెయ్యి జనాభాకు ఉన్న పాలోవర్ల ప్రాతిపదికన) కలిగి ఉన్న జాబితాలో జిల్లా అధికారిక ట్టిట్టర్ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది. పాలోవర్స్ పరంగా ప్రస్తుత ఏడాది త్రైమాసికం చివరలో 20 వేల మైలురాయిని దాటిన కలెక్టర్ అధికారిక ట్విట్టర్ ఖాతాను ప్రస్తుతం 20 వేల 200 మంది అనుసరిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 5.4 లక్షల జనాభా గాను ప్రతి వెయ్యి మందిలో 37 మంది రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అధికారిక ట్టిట్టర్ ఖాతాను పాలో అవుతున్నారు. సంఖ్య పరంగా చూసుకుంటే అత్యధిక మంది అనుసరించే ట్విట్టర్ ఖాతాల జాబితాలో వైశాల్యం, జనాభా పరంగా చిన్న జిల్లా అయిన రాజన్న సిరిసిల్ల జిల్లా రెండో స్థానంలో ఉండడం గమనార్హం. 2011 గణాంకాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా జనాభా కేవలం 5 లక్షల 46 వేలు కాగా ఇదే కేటగిరిలో 22 వేల మంది అనుచరులతో ప్రథమ స్థానంలో ఉన్న కరీంనగర్ జిల్లా జనాభా 10 లక్షల ఐదు వేలు ఉంది. సిరిసిల్ల జిల్లాతో పోల్చుకుంటే సుమారు రెండింతలు ఉన్నారు. ట్విట్టర్ ఖాతాను ప్రారంబించినప్పటి నుంచి ట్విట్టర్‌ను క్రియాశీలకంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ కార్యమాల వివరాలు, మంత్రులు, జిల్లా కలెక్టర్, ఇతర విఐపిల పర్యటనల వివరాలు ఎప్పటికప్పుడు అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేయడం, ప్రజా సమస్యల పిర్యాదులను పరిష్కరించేందుకు త్వరిగతిన స్పందిస్తుండడంతో రాజన్న సిరిసిల్ల అధికారిక ట్వట్టర్ ఖాతాను అనుసరించే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. మొదటి నుంచి ప్రథమ స్తానంలో ఉంటూ వస్తున్న కలెక్టర్ ట్విట్టర్ ఖాతా తాజాగా 20 వేల మైలురాయిని దాటింది.

## ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే

- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల వల్లే ఉత్తమ సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని, అలాంటి ఉత్తమ పౌరులను ప్రభుత్వ పాఠశాలల్లో తయారు చేస్తూ ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించుకోవడం అభినందించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాధికారి డి.మాధవి, లయన్స్ క్లబ్ నాయకులు టివి.రావు, విజయ, బండ బాబురావు, సాదుల వెంకటేశ్వర్లు, వేల్పుల రమేష్, మట్ట రాంరెడ్డి, కావేటి రాజగోపాల్, అజీజ్, ఎరబాటి వెంకటేశ్వర్ రావు, ఎం.సత్యనారాయణ రెడ్డి, మొయిద్, రాంచంద్ర రెడ్డి, శ్రీనివాస్, రాంకిషన్ రావు, మహేందర్ రెడ్డి, కుమారస్వామి, బోడకుంట రాంకిషన్ ఉన్నారు.

## ఐటిఐలో రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ఆగస్టు 2022-23వ విద్యా సంవత్సరం ప్రవేశాలకు మిగిలి ఉన్న సీట్ల కోసం రెండో విడత అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులు ఈ నెల 07 నుంచి 17 వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఆగస్టు 01, 2022 నాటికి 14 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు అర్హులని, అభ్యర్థులు తమ సొంత సెల్‌ఫోన్ నెంబర్ ఉపయోగించాలని, రిజిస్ట్రేషన్ చేసిన ప్రతీ అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐటిఐలో అప్షన్లను ఎంచుకోవాలని, ఈ వకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని, పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, కన్వీనర్ ఎ.నర్సింహాచారి తెలిపారు.